Regd No. N. 45 M. 3813

వెల ఒక అణా

102852

మూడురాజ్యాల ఒడంబడికలో మరిరెండు దేశాలు

గోలకొండపత్రిక

...రకొన్నిచోట్లు గ్రీకుల పశమగుట

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ కార్తీక బ॥ ౧౪ (౨౮-౨-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౫౭

రష్యామైత్రికై బ్రిటను యత్నములు

పార్లమెంటులో విదేశాంగమంత్రి వివరణ

గ్రేటుబ్రిటనుకూ ఇతరదేశాలకు ముఖ్యంగా గ్రేటుబ్రిటనుకూ సోవియటు రష్యాకూ, విచీప్రభుత్వానికీ, అమెరికా సంయుక్తరాష్ట్రాలకూ, మధ్యవున్న ప్రస్తుత సంబంధాలనుగురించి పార్లమెంటులో నవంబరు ౨౬వ తేదిన బ్రిటిషువిదేశాంగమంత్రి లార్డ్ హాలిఫాక్సు సమీక్ష చేసినాడు ప్రస్తుతయుద్ధానికి బాధ్యులు బ్రిటిషువారేనని మొలొటోవ్ చేసిన నేరారోపణలకు లార్డ్ హాలిఫాక్సు తీవ్రముగా సమాధానము చెప్పినారు. మొలొటోవ్ బెర్లిన్ వెళ్ళినప్పుడు జరిగినసంభాషణలతో ఏమి సంభవించినది సూచించుటకునాకు ప్రస్తుతము నాకు తగినన్ని విశేషాలు తెలియవు. సోవియటు ప్రభుత్వముతో వ్యాపారపుఒడంబడిక చేసుకొనుటకు మేము కొన్ని సూచనలను చెప్పినాము. ఈసూచనలను సోవియెటు ప్రభుత్వముఇంకను ఆలోచించుచునేవున్నది. వీటికి సోవియెటు ప్రభుత్వముఎట్టి సమాధానముఇచ్చునో అని మేము ఎదురుచూచుచున్నాము. ఈసూచనలను సోవియెటు రష్యా అంగీకరించునని భావించుటకు మాకు కారణముకనపించుచున్నది. సోవియటు రష్యా ఆక్రమించుకున్న భూభాగాలవిషయమై ఉత్పన్నమైన వివిధ సమస్యలలోనూ రాజీఏర్పాటుచేసుకొనుటకుగూడ కొన్ని సూచనలనుచేసినాము ప్రస్తుతము బ్రిటిషు ప్రభుత్వమువారు నిర్వహించవలసిన బాధ్యతలనుదృష్టిలోవుంచుకొనే ఈసూచనలనుప్రతిపాదించితిమి. ఈఉభయప్రభుత్వాలమధ్యమైత్రి పెంపొందజేసుకొనుటకు కొన్నిఆపోహాలనుతొలగించుకొనుటకుగూడా మేముకొన్ని సాధారణసూచనలనుచేసినాము. ఈసూచనలకు సంబంధించిన కొన్ని వివరములు పత్రికలలో ప్రకటితమైనవి

“ఈసూచనలన్నిటికిని సమాధానముకొరకై ఇంకా ఎదురుచూచుచున్నాము అందుచేత ఈవ్యవహారాలనుగురించి విశేషాలేమీ చెప్పలేని పరిస్థితిలోవున్నాను.”

లార్డుహాలిఫాక్సు ఇంకఇట్లుచెప్పెను. “ఫ్రాన్సుపట్ల హిట్లరు తనవామాయాలు బుజ్జగింపు విధానాన్ని క్రూరవిధానాన్ని ప్రయోగిస్తున్నాడు. ఆన్యాక్రాంతఫ్రాన్సులో ప్రస్తుతంచిక్కులు, జర్మనులో రైన్ నుంచి ఫ్రెంచిప్రజలను ఖాళీచేయించుటవల్ల మరీఎక్కువైనవి. ఫ్రెంచిప్రజల ఆక్షేపణలు ఇప్పటికే నిష్ప్రయోజనమైనట్లే తెలుస్తున్నది.”

గ్రీకునుగురించి ముచ్చటించుచు విదేశాంగమంత్రి [illegible] దేశంతోసహా గ్రీసు [illegible] తనునిర్లక్ష్యంగా [illegible] చెప్పెను

ఇటాలీయులు [illegible]

హాలిఫాక్సు [illegible] ‘అంతర్జాతీయ [illegible] తో వహిస్తున్నదని ముసోలినీ ఇటాలియన్ ప్రజలకు హామీఇచ్చుచున్నను ఇటలీలో [illegible] మంది టరాంటోలో విపత్తు [illegible] విచారపడుచున్నారని ఊహించవలసివస్తున్నది ఈకొత్తయుద్ధంలో తమకుసంభవిస్తున్న పరాభవానికి విచారపడుతున్నారు ఈకొత్తయుద్ధం [illegible] భావిస్తున్నారు”

జర్మనీ పరాజయం

బ్రిటను మనోధైర్యాన్ని విమానదాడిద్వారా ధ్వంసంచేయ బూనుకొని జర్మనీపరాజయాన్ని పొందిందని చెప్పవచ్చు లార్డు హాలిఫాక్సు గారు ఇట్లు అన్నారు.

“బ్రిటిషునౌకాబలమును, బ్రిటిషువిమానబలమును నాశనముచేస్తేనే తప్ప, జర్మనీకృషినిష్ఫలమైపోక తప్పదు. ఈవిషయము హిట్లరుకు కూడ తెలుసుననే నానమ్మకము అందుచేతనే, రానున్న శీతాకాలపుఇబ్బందులనుంచి తనప్రజలను కాపాడుటకు హిట్లరు అతితీవ్రముగా రాజకీయఎత్తులనువేస్తున్నాడని నాకుతోస్తున్నది ఇతడికృషి కేవలం రాజకీయవిజయాలకు మాత్రమే చెందివుండునని నేనుఅనుకోను ఇదివరలోఇచ్చిన హామీలనుగాని వాగ్దానాలనుగాని పాటించకుండా హిట్లరుఏదైనాతనకులాభిస్తుందతోస్తే తనరాక్షస హస్తాన్ని ప్రయోగించుటను నకళ్ళఎదుట నేజరుగబోతున్నది.

కాకా[illegible]లీకంబా ఎర్పడ్డ ఆర్థిక ప్రాబల్యంవల్ల హిట్లరు ఎన్నెన్నిఘోరకృత్యాలు ఇకమీద చేసినప్పటికీ, అతడిఆంతిమ దినముకూడా తప్పనిసరిగావస్తుంది ప్రశాంతవిజయాన్ని సాధించుననో ఈనాజీరాక్షసబానునుంచి ప్రపంచాన్నివిముక్తిచేసి శ్రేష్ఠతరప్రపంచనిర్మాణానికి పూనుకొందుము

దావూదుదొంగ

దావూద్ అనేదొంగ యావజ్జీవనము జెయిలుయాత్రచేసినవాడు హైద్రాబాదును గడగడలాడించినవాడు ఎన్నోమారులు జెయిలునుండి తప్పించుకొన్నవాడు ౧౪ ఏండ్లశిక్షను అనుభవించుచుండినవాడు అందు ౭ ఏండ్లు గడిచేవరకు వానికి జెయిలు వాతావరణం బాగనిపించలేదు ఎట్లోతప్పించుకొని బయటపడినాడు. ఒకతుపాకిని సంపాదించుకొన్నాడు. హైద్రాబాదుహోటల్లో శంకర్ షేర్ హోటల్ యజమానిపైకి నడచినాడు. తేపైకం లేకపోతే యిదిగో చూడు యీగుండు! అన్నాడు, హోటల్ వాడు మూట చేతికిచ్చినాడు దావూదు పైకంతో పలాయనం చిత్తగించినాడు పోలీసువారు గుంపులుగుంపులుగా నాలుగుమూలలా వాన్ని వెదకినారు. ఒకచోటదొరికినాడు దావూదు తనతుపాకిని కాల్చినాడు, గుండుపగులలేదు. అసలందు గుండే లేకుండెనోయేమో, ఉత్తతుపాకితోనే యింత హడావిడిచేసెనోయేమో ఎట్లయితేనేమి [illegible] పట్టినవారు పోలీసువారు ఇకైనా జాగ్రత్తగాఉండాలె.

మహాత్మునికి నెత్తురుపోటు

గాంధిమహాత్ముడు నవంబరు ౨౮ వతేదినుండి విపరీతమైన నెత్తురుపోటుచే బాధపడుచుండెను. డాక్టర్లు వారిని రెండురోజులు ఎవరితో గాని ఏమాత్రముమాట్లాడకుండ పూర్తిగావిశ్రాంతిగైకొనవలసినదని సలహానిచ్చినారు.

నవాబీ మోసగాండ్రు

హైద్రాబాదులో మరికొందరు సాహుకార్లు మోసపోయినట్లు తెలియవచ్చినది, సరస్వతిబౌసులో ౨౧౧౦ రూపాయీలు తీసుకొనిపోయినారు, వారుకొనుకపెట్టిన “౨౦ గారుపెట్టెను” తీసిచూడగా అందు-న్నిరాళ్లే ఉండినవి! బాల్కిజీఅనువారివద్ద ౯౦౦౦ రూపాయీలు తీసుకొనిపోయినారు వారివద్ద ఉంచిపోయిన పెట్టెలోకూడా రాళ్లేమిగిలినవి. ఈ గుంపులో లక్ష్మీనారాయణ అనేవాడుకూడా చేరియుండినాడట వాన్ని పోలీసువారు పట్టుకొని జమానతుపై వదలినారు.

యాదగిరి దేవాలయం

క్రొప్టన్ గారు ౧౮వ నాడు యాదగిరిదేవాలయానికి వేంచేసినారు. సర్ టాస్కర్ గారున్నూ వేంచేసియుండిరి దేవునిహారతికి సర్ టాస్కరు గారు ౫రూ॥ దక్షిణ సమర్పించుకొన్నారు అప్పటి సంస్కృతపాఠశాల విద్యార్థులకు పైకము పంచిపెట్టించిరి

(హై. బుల్లెటిన్)

వనపర్తి విద్యార్థుల హర్తాల్

వనపర్తి సంస్థానంలోని విద్యార్థులుచేసిన హర్తాల్ విషయంలో సంగతులేమో విచారించుకొనవలసినదని కోర్టు వాడింగారిని పంపినారని తెలియవచ్చుచున్నది

(హై- బుల్లెటిన్)

కొల్హాపూరుమహారాజుగారి మరణము

బొంబాయిలో నవంబరు ౨౬ వ తేది అపరేషను జరుగుచుండగా కొల్హాపూరు మహారాజుగారు మరణించినారు

గ్రీకులకు మరి రెండు పట్టణాలు చిక్కుట

అపారమైన శత్రుయుద్ధ సామగ్రి లభించుట

గ్రీసు-ఇటలీల యుద్ధమునుగురించి నవంబరు ౨౨వ తేదినుండి ౨౭వ తేదివరకువచ్చినవార్తలలో మరిరెండుచోట్లను గ్రీకుసేనలుపట్టుకొనినట్లు తెలిసినది అందొకటి కొరిట్జాకుఉత్తరమున ౨౦ మైళ్ల దూరంలోనుండే పోగ్రాడెట్జు పట్టణము. ఈపట్టణములో గ్రీకుసేనల పురోగామిభాగము నవంబరు ౨౪వతేదిమధ్యాహ్నము ప్రవేశించె. ఆపట్టణము గుండాపోవు ఆవలికిగూడపోయి- ఇటాలియన్ సైనికసన్నాహములకుచేయుచుండే దురాజోరేవును పోవురెండుపెద్దరోడ్లు ఒకదానినొకటి దాటుచోటికి ౫౫ మైళ్ల దూరంలోనుండే ఎల్బాసన్ పట్టణమునకుపోవు బాటనెక్కినవి కొరిట్జాకువాయవ్య దిశన ౧౨మైళ్లదూరములో పర్వతమధ్యగత పట్టణమగు మాస్కోపోలీస్ లోకూడ గ్రీకుసేనలుప్రవేశించినవి తక్కినచిన్నిరంగములలోను గ్రీకుసేనలు ముందడుగు వేయుచున్నవి.

గ్రీకుసేనలు వేలకొలదిమంది ఇటాలియా సైనికులు ఖైదులుగ చిక్కుచున్నట్లును- అపారమైన ఇటాలియను యుద్ధసామగ్రి చిక్కుచున్నట్లును-ప్రతిపూట వార్తలు వచ్చుచున్నవి. ముఖ్యముగా కొరిట్జాపతనంలో అధికముగా లాభము కలుగుచున్నది కొరిట్జాలో ౧౧౧మంది గ్రీకులు- రగురు ఆఫ్సరులు యుద్ధ [illegible] మేజరుగల క్రొత్తపురిపాలకసంఘమును గ్రీకులు ఏర్పాటుచేసినారు

ఇపుడు గ్రీకుసేనలు ఆల్బేనియాలో కనీసము ౫౦ మైళ్లవరకు ముందుకు చొచ్చుకొని పోయియున్నవి- గ్రీకువారిభూమిపై ఒక్క-ఇటాలియాసైనికుడుకూడ [ఖైదీ గాతప్ప] లేడు

గ్రీకుప్రదేశములపై ఇటాలియులను, ఇటాలియులప్రదేశములపై గ్రీకులను, బ్రిటనులును విమానాలలోపోయి బాంబులను వేయుచునేయున్నారు- ఇటాలియులబాంబులచే సామాన్య జనులుగామరణించుటయో ఆస్తినష్టమో జరుగుచున్నట్లును, గ్రీకుల, బ్రిటిషువారల బాంబులచే ఇటాలియుల సైనిక ముఖ్యముగల వాటికే ఎక్కువనష్టము కలిగించబడుచున్నట్లును గ్రీకులును బ్రిటిషువారును ప్రకటించుచున్నారు- టూరాంటోహార్బరు-పోగ్రాడెట్జువద్ద పారిపోవుచున్న ఇటాలీయ సేనలు, బారిశైత్యే స్టేషను, పెట్రోలుశుద్ధి కర్మాగారాలు, ఈజిప్టులో టిరానకు ఆగ్నేయమున ౨౦ మైళ్లదూరములో ఎల్బాసన్ గోడ్డు, ఆఫ్రికాలో తూరుఎడారిలో ఎలాడన్, గజాలా, మెనాస్టరీ గాబటో.. ఈచోట్లపై బ్రిటిషు విమానాలు నవంబరు ౨౨, ౨౫వ తేదిలలో బాంబులు వేసినవి.

ఇటాలీయవిమానాలు, ౨౨ వ తేదిన మాల్టాపై బాంబులువేయుటకు వచ్చినపుడు వాటిలోఒకటి బ్రిటిషువారిచే క్రింద కూల్చబడినది ఆదేరోజు మధ్యాహ్నము ఇటాలీయ విమానాలు నేపుల్స్, కొర్ఫు అనుదీవులపైకిపోయి బాంబులనువేసినవి. ౨౫వతేదిన ఇటాలియ విమానాలు యాథెన్స్ లో గ్రీకుసైనికస్థలాలపై బాంబులు వేసినవి.

ఇటలీవారి నురాజో, టొబ్రక్, భార్డియ, డెర్నా అను-చోట్లపై ౨౫వతేదిన బ్రిటిషు విమానాలుబాంబులు వేసినవి,

ఆర్జిరోకాస్ట్రోలు ప్రవేశము

నవంబరు ౨౭వతేదిన గ్రీకుసేనలు ఇటాలియసేనలను సామగ్రిని ఆందిం- ఒక రోటగు ఆర్జిరోకాస్ట్రోపట్టణములో ప్రవేశించెనట.

అడవి బాపిరాజుగారి ఉపన్యాసము

ఈ నవంబరు ౨౯వ తేది శుక్రవారం సాయంత్రం ౫ గంటలనుండి హైదరాబాదు-దక్కన్ నగరమందు సుల్తాన్ బజారులో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గారి అధ్యక్షతన శ్రీ అడవి బాపిరాజు గారు “లలితకళలు”నుగూర్చి ఉపన్యసించును

నాందేడు అల్లరులు

నిగరాని ఎగిరిపోయినది

నాందేడులో జరిగిన అల్లరుల సంగతి [illegible] మహామ్మద్ ఇబ్రహీం [illegible] పోలీసువారు పట్టుకొనియు [illegible] ఆతనిని విడిపించుకొనిపోయెను [illegible] న్యాయాధికారి [illegible] నిన్నటిదినం హైదరాబాదు [illegible] న్యాయాధికారి [illegible]

(౧) [illegible]

(౨) [illegible] పాపర) [illegible]

(౩) [illegible]

(౪) జమానతు ఇచ్చిన [illegible] చేయుటకు నిందితునకు [illegible] అధికారము [illegible] లేదు

(౫) పోలీసువారు నిందితుని అరెస్టుచేసియుండిరి కావున ఆతనిని సహ్యమైనదా [illegible] విచారించుకొనదా అమానతునా చేయలేదు

(౬) [illegible] దాఖల్ చేసి [illegible] జమానతు దాఖల్ చేసినప్పుడు నిందితుని హాజరు [illegible] న్యాయాధికారియొక్కట [illegible] పోలీసువారి జవాబు [illegible] విజ్ఞప్తి [illegible] అని పోలీ[illegible] న్యాయాధికారి [illegible] అని [illegible] నిగరాని [illegible]

[illegible]

గాంధీమహాత్ముడు

[రెండుభాగములు]

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అధోగతిపాలై కాని నలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మవిశ్వాసమును గోల్పోయి, స్వయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

“ఎప్పుడెప్పుడు ధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్చుటకై జనించుదు”నని శ్రీకృష్ణుడు పల్కాణించినటుల

మహాత్మా గాంధీ అవతరించినా [illegible] బోధించి విహరించినా [illegible] య నేర్చ అద్వితీయమైన గ్రంథము

శ్రీ [illegible] అమూల్యమైన “[illegible] [illegible]” అనాలు.

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

అజ్ఞాత కవి
అంబటిపూడి వెంకటరత్నంగారు

వ్యాసకర్త

ధవళా శ్రీనివాసరావుగారు

బ్రిటిష్ఆంధ్రులకు మనకూ పరిపాలనాభేదం తప్ప తదితరవిషయాలల్లో విడిపోరానిసంబంధం ఉంటూవచ్చింది. అనినుంచి ఎందరో కవితల్లజాలను, ఎందరో వ్యాకరణ శాస్త్రవేత్తలను, పండితులను, పాఠకులకు అన్నిరకాలవారికి మన తెలంగాణా ఆశ్రయమిచ్చి, క్రమేణా వారి స్వదేశముగా మారిపోయింది అలావచ్చినవారిలో ప్రస్తుతం నేను పాఠకసోదరులకెరుకపరచవలసిన వ్యక్తి, ఆధునిక కవిశేఖరులలో ఒకరు అజ్ఞాతవాసములోనున్న అంబటిపూడి వెంకటరత్నంగారు. ఆంధ్రవిద్యార్థులకు వారిజీవితం ఆదర్శప్రాయమయింది. వెంకటరత్నంగారంటే మన నిజాంరాష్ట్రపౌరులలో ఏకొద్దిమందికో తప్ప ఇతరులకు తెలియదనుకుంటాను. వారి ఆనుసంవత్సరముల తెలంగాణాజీవనాన్ని మీముందుంచడం నాపవిత్రవిధిగా భావిస్తాను.

వెంకటరత్నంగారి జన్మస్థానముగుంటూరు మండలానికిచెందిన బాపట్లతాలూకాలోని ఏదుబాడు అగ్రహారం. వీరు ౧౯౩౦ సంవత్సరములోనే బహుశా బి-ఎ-పరీక్షలో కూర్చున్నారు. దురదృష్టవశాత్తు పరీక్షలముందుజబ్బుపడి ఉత్తీర్ణులు కాలేకపోయారు. అప్పుడు వీరివయసు ౨౦ సంవత్సరాలు

వీరు కాలేజీచదువుప్రారంభము చేయకముందు సంస్కృతాన్నభ్యసించడానికి ఆంధ్రవిద్వన్మణులగు శ్రీవేలూరి శివరామశాస్త్రిగారి ప్రియశిష్యుడుగా కొన్నాళ్ళుగడిపారు. శ్రీ శాస్త్రిగారు ప్రస్తావవశంగా "అబ్బాయీ! కేవలం సంస్కృతమే కాకుండా ఆంగ్లములోకూడా ఉన్నతవిద్యనభ్యసించి ఉండాలి. ఈఆధునికయుగంలో" అన్నపలుకులు శ్రీవారిహృదయానికితట్టి కొన్నాళ్ళకు అక్కడినుంచివెళ్ళి కాలేజీలో ప్రవేశించారు.

వెంకటరత్నంగారు పరభాషలలో పరిశ్రమ చేస్తున్నా తన ఆంతరంగిక శాసనసభలో మన తెనుగుతల్లికి ఏస్థానమువిడిచిఉంచాలో దాన్ని భద్రంగాదాచిఉంచారు. దాన్ని ఎంతపవిత్రంగాఉంచాలో అంతపవిత్రంగాఉంచారు. మహాపురుషులజీవనప్రవంతులు తమపుంతలను ఒక్కుమ్మడి మార్చుకొని మెలుపులుదిరిగే పవిత్రసమయమది దాన్నే మనముమార్పు (Turning) అంటాము ఈమార్పులుమహాపురుషుల జీవితాల్ని స్వభావసిద్ధంగాఅంటిపెట్టుకొని ఉంటాయనడానికి, మనచరిత్రయేప్రబలనిదర్శనం. దక్షిణఆఫ్రికాలోనిభారతీయకూలీల కష్టాన్ని తీరునభారతభూమికి ప్రపంచములో సాటిలేనిమహాత్మునిప్రసాదించినది ఆవహ్నిలో ఉద్భవించిన దివ్యప్రభలేకరంచంద్రునిలోచేరిమహాత్మునిగామార్చివేచినవి గయాక్షేత్రములోని ఒకఆలయములోఉంచబడ్డ శ్రీకృష్ణవిగ్రహమే. కొంటెగోరాంగుని చైతన్యమూర్తిగామార్చినది. శ్రీరామకృష్ణపరమహంసలోని నిరాడంబరప్రతిభయే స్వామివివేకానందునివంటి నాస్తికుని ఆధ్యాత్మికావతారముగానొనర్చినది-

ఈవిధంగా ప్రపంచచరిత్రను పరిశీలిస్తేమనకెన్ని ఉదాహరణలు దొరుకుతాయి. శ్రీ శివరామశాస్త్రి గారిదివ్యసందేశమే, ఆంధ్రసాహితీక్షేత్రములోఅలసటలేకుండా కృషిసల్పేనూతనకవిని ప్రసాదించింది. వారేమన వెంకటరత్నంగారు. వెంకటరత్నంగారు సంపూర్ణంగా ఆంధ్రభాషాసేవకుడుగామారిపోయాడు. హృదయము ఆంధ్రమాతృకయందులగ్నమయింది, తనలోనిప్రతిభాంశువును తెనుగుతల్లికే యజ్ఞంచేయాలన్నదీక్ష వారిలోఉద్భూతమయింది, ఇంటిదగ్గర ఆశయసాధనకు అనుకూలవాతావరణంలేకపోయింది ఆటిపంజరములోంచివిడిపోయే పక్షిలాఇంటినుంచిలేచారు. ఏఏప్రదేశాలల్లోతిరిగిందీ సరిగ్గాచెప్పలేము, కానిపల్నాడు తాలూకాలోని నాగార్జునకొండ ఎత్తిపోతలు, గుత్తికొండ, అమరాబాదు, దేవరకొండ ఇవన్నీ సంచరించాడు పైవన్నీకొండల ప్రదేశాలే ఆప్రదేశాలల్లోతిరుగుతూ ప్రకృతిసుందరదృశ్యాలనుఎన్నిటిని తనహృదయపుస్తకములోవ్రాసుకున్నాడో మనముచెప్పలేము, అవన్నీ తర్వాతవారికావ్యరూపకంగా బయల్పడ్డవి. పైప్రదేశాలన్నీతిరిగి శ్రీవారు అత్రాఫుబల్దా, జిల్లాకు చేరిన చందూరుగ్రామముచేరుకున్నారు. ఆ చందూరు పూర్వకాలం ... ప్రాముఖ్యము చేసుకున్నదో! శ్రీవారికివిశ్రాంతి స్థానంగాఏర్పడ్డ పైగ్రామముసువాసుగాబస్తీఅయినా ... నుంచి ఎక్కడికిపోడుకూడాలేదు. శ్రీకవిగారు కాలినడకతో నేవచ్చారు చందూరుప్రవేశించినపుడు, ఏమీఎరుగనిఅమాయకులవలెఉండేవాడు. ఎన్నాళ్ళనుంచో మనుష్యులమొగమెరుగని ఒకపాత ఇంట్లోవీరు నివాసమేర్పాటుచేసుకున్నారు. మినుకుమినుకుమనేఒకదీపము ముందుకొన్ని కాగితాలువేసుకొనిఊరికేరాత్రిళ్లు ఒకటి రెండుగంటలదాకా ఒంటరిగావ్రాసుకుంటూన్నారు! ఇట్లాచాలాన్నాళ్ళుగడిచిపోయినవి పలుకరించుకూడా ఎవ్వరులేకపోయేవుండేవున్నారండి. వారికిపలకరించేవారులేకపోతేఏం? పవిత్రమైన కవితామతల్లిదివ్యసాన్నిధ్యములో మైకరిల్లితపస్సుచేయుటయే వారికిపరమానందదాయకము. ఆతల్లిఅంతర్యములోజొచ్చి అక్కడఉండేఅనంతమైన మాధుర్యాన్ని చవిగొనడమే, వారిజీవితపరమావధి అమాత్యకలోని అమృతధుగ్ధాల్ని పీల్చుతూ బాహ్యప్రపంచాన్ని మరచిసంపూర్ణంగాతన్మయతచెందడమే, వారికి పదివేలు, బాహ్యంగాఏలాంటిసౌఖ్యములేదు ఆ గుప్పెడు మెతుకులపయినకూడా లక్ష్యములేదు ... ఒక్కొక్కదినము నిరాహారంగానే గడచిపోయేది. నిరంతరము వ్రాయడమే వ్రాయడము ఆలోచించడమే ఆలోచించడం నిజానికి శ్రీకవిగారెంతో కష్టపడ్డారు. ఎన్నో ఇక్కట్లపాలయ్యారు. ఏలాంటికష్టమనుభవించవలసివచ్చినా, తల్లిసేవను మాత్రం లోటురానీయలేదు. దినదినము వృద్ధిపొందడమే మొదలెట్టిందా సేవ. ఒకనాడుతన కష్టాలన్నీ హృదయానికితట్టి కవిగారు తనదేవిని సంబోధించుచుంటూ

> గీ॥ అపలలములమేసి నీరసాహుమంటి
> విడిచిమనజాలనే! తల్లి గడియనీవు
> వలదువలదంత లోసగు గర్వంపుసేనము
> కూడియుండుము ధరపయిని కూడులేదే!


అనిఅన్నారు. పైపద్యమువల్ల నేశ్రీకవిగారిలో ఉద్భవించిన ఉత్తమ కాంతి ఎంతతీవ్రరూపందాల్చింది! అంతరంగిక దృష్టికలవారికి తెలుస్తుంది.

ద్రవ్యసంపాదనా లేదు తనస్థానికజీవితాన్ని ఉల్లెట్టివేయడానికి ఏవలుగురిపిల్లలకో యింగ్లీషు సంస్కృతము నేర్పేవారు. ఇట్లా కొన్నాళ్లుగడిచిపోయినవి. తర్వాతకవిగారుఆక్కడికి రెండుమైళ్ళదూరం అడవిలోఒక మామిడితోటలో ఉనికిఏర్పాటు చేసుకొన్నారు. అక్కడికి సమీపములోఒక కొండ ఏమలగుట్ట అనుపేరుది ఉంది శ్రీవారుప్రొద్దుగూకులు కూర్చొని ఏకాంతంగా ప్రకృతినారాధించేవారు. ఆరోజులలోనే కవిగారు తమప్రథమకావ్యమైన "ప్రణయవాహినిని" వ్రాసింది. ఆచార్య రాయప్రోలుసుబ్బారావుగారు ఆకావ్యాన్ని చూచి "మీరెక్కడఉంటారోగాని అక్కడచాలారమ్యదృశ్యాలున్నట్లున్నాయి" అని శ్రీవారితోఅన్నారట, ఇట్లుఋషియైతేవ్రతపసులోవ్రాశాడా కావ్యాన్ని "నానృషిః కురుతే కావ్యం" అన్నసూత్రం వీరికెంత మటుకు అన్వయించిందీ పాఠకులూహింతురుగాక. ఈకావ్యం వ్రాసిన తర్వాత ఊళ్లోనే ఉంటూఉండేవారు.

దరిద్రుల అంటేకవిగారికెంతో ప్రేమ. వారికష్టాలను మనసుకెచ్చుకొని కంటనీరు బెట్టేవారు. ముఖ్యంగావికలాంగులంటే ప్రాణము. వారికొరకే వారువచ్చినసంవత్సరమే, కొందరి యువకులతోడ్పాటుతో "దరిద్రనారాయణసేవాసమితి" ని స్థాపించారు. ప్రతిశుక్రవారము ఒకవందమందికీ దలకు, వికలాంగులకు కవిగారుస్వయంగా అన్నముపెట్టేవారు ఆవారముఒకవికలాంగికైనా, ఒకవికలాంగునికైనా క్రొత్తగుడ్డలు తెప్పించి యిచ్చేవారు ఒకతిపెదబ్బులు లేనందున ఇదివరకేవచ్చి నఒకవికలాంగునికి దోవతినిచ్చిపంపాడు. వెంటనే ... వాలుగుకోసుల దూరమునుంచిరాగా రెండవదోవతిఇచ్చి తుండుగుడ్డలతో ఉన్నారు కవిగారు ఆపత్కాల బాంధవులలో అగ్రగణ్యుడు, చందూరులో ఒకసంవత్సరంఘోరమైనకలరావచ్చింది ఆకలరాలోవందజనానికి నాశనమైపోయింది. శ్రీవారురాత్రనక ప్రొద్దనక ప్రతియింటికినిరిగి యోగక్షేమాలరనీ ధైర్యము చెప్పుతూ, తగినసలహాలనిస్తూఉండేవారు. హరిజనుల ముంగిళ్లలలోకూడులేదని తెలిసిన వారికి తగినంత ప్రసాదము బియ్యము చేకూర్చి పంపేవారు.

వారిలోఉన్న నిడంబరత అత్యంతము వారిజీవితాంగణములోఆడంబరము ఒక్కనలుసంతైనా గోచరించదు. వీరు "ప్రణయవాహిని"వ్రాసేంతవరకు వీరిప్రతిభనుమాత్రము ఎవ్వరుగుర్తించలేదు. కవిగారిపవిత్ర జీవితాన్ని హృదయంగమముచేసుకోవాలంటే, వారునిర్మించుకొన్న కావ్యసౌధములోకివెళ్లితేఅందుకన్నుగలప్రతివాని ఇంకాకేవకు తెలుతక్కలుగోచరిస్తాయి. వీరికావ్యాల్లో "ప్రణయవాహిని" "వత్సలువనవాటి" "మైనాకుమారి", 1857సంవత్సరప్రవిప్లవగాథ "మొహరా" (రజబ్ సింహానికాలమునాటి చరిత్రాత్మకవిషయము) నాటకాలలో "గోరాంక" "దక్షిణ" "శకాదర్శన" ఇంకాఎన్నో ఇంగ్లీషు అనువాదాలున్నాయి. మొదటికావ్యంతప్ప అన్నీ అముద్రితాలే. ఇంతచిన్నవయస్సులో, ఇంతకొద్దికాలములోఈవిధంగా కృషిచేసినవారు మన తెలుగు కవుల్లోలేరు. వీరివలెకష్టాలనుభవించిన వారుకూడ అరుదే, వీరుపత్రికాముఖాలల్లో ప్రకాశించకపోవచ్చు, పండితసభలలో సన్మానాలుపొందకపోవచ్చు. కవికోకిల, కవికేసరి వంటిగొప్పగొప్ప బిరుదాల్ని ధరించకపోవచ్చు కాని నిజమైనాభాషాసేవకుడంటే వీరినేఅనాలి. వీరిప్రతిభ నిపురులోకప్పిననిప్పువంటిది. మొయిలు గప్పిననక్షత్రమువంటిది, పర్వత ప్రాంతములో ఉన్న పారిజాతమువంటిది.

ఇట్లాంటి ప్రతిభాశాలికి చందూరులోనే తీరనిలోటు కలిగింది. వీరితమ్ముడు23సంవత్సరముల వాడు మంచివ్యక్తిగలవాడు, అన్నను గురుభావంగా, దైవభావంగా చూసేవాడు. అన్నకు అన్నివిధాల అండగాఉన్నవాడు, అన్నకోసమింటినుంచివచ్చికొద్దిరోజులలోనే ఆకస్మాత్తుగా జబ్బుపడి ౫, ౬ దినాలలోనే మరణించాడు. కవి వాంఛ్ఛైవరూలేరు. పరదేశము, తనంత తమ్ముడుతనచేతుల్లో ప్రాణాల్ని వదలడం ఎంత హృదయవిదారకమైన సంగతో పాఠకులే గ్రహింతురుగాక. ఈవిధంగా విషాదాంతంగా చందూరులోజీవితపుస్తకంలోని అధ్యాయంగడచినతర్వాత శ్రీవారుతల్లిదండ్రులను దుఃఖమూరుల చేయాల్సని చందూరు నుంచి ప్రయాణమైనప్పుడు మాత్రము పదిఊళ్ల పెట్టుకంటనీరు పెట్టని మానవుడుండేనల్ల కాయిగా భావించాలి. మాచందూరు పట్టిలో మళ్లీవెనుకటికన్న వేయింతలకారుచీకట్లు గ్రమ్మినవి. మళ్లీఆవిజ్ఞానదీపాన్ని సందర్శించే రోజులెప్పుడూ అని నిరీక్షిస్తూంటాము.



గోలకొండ గ్రంథాలయము

నాటికాగుచ్ఛం

గుడిపాటి వెంకటచలంగారివి- ప్రకాశకులు నవ్యసాహిత్యార్క్సు. పోస్టుబాక్సు ౨౫౧౦ మద్రాసు. పుటలు ౭౮. వెల ఆరు అణాలు.

ఇందు ౧ రంగదాసు, ౨ ఏంజబ్బు, ౩ పంకజం ౪ వీరమ్మ. అను ౪ వచనవాటికలు కలవు. భాషవ్యావహారికం. మొదటికథ ఉత్తమనీతిని తెలుపు రసవత్తరనాటిక వ్యభిచారం, శృంగారంచూచుట ఏమిన్నీలేని కథ చాలాబాగాఉన్నది. రెండవది "ఏంజబ్బు" అనునదికూడా బాగాఉన్నది. ఆధునికయువకులలో చాలమందికుండేజబ్బేగనేరియా.ఇందు నిరూపితం అత్తమామలు వారిమాటలువినే భర్తపెట్టుబాస పెట్టివోయిందు బాగా నిరూపించినారు. ఆధునిక హిందూసంఘాన్ని ఎదుర్కొనుచున్న సమస్యను లేవదీసినారు. ఉన్నతజాతులలో విడాకులపద్ధతి లేదు. భర్త "నాగరత్నం"అను భోగముదానినుండి సంపాదించుకొన్న గనేరియాఅన్నిని తన నూతనవధువుకు పంచిపెట్టి దానినిపెంచుతూ భార్యను చాలాఘోరంగా హింసించితే ఆపిల్లకు దిక్కేమిటనునదే యీనాటి ప్రశ్న. సనాతనులు "భర్త కుష్ఠురోగి అయినా భార్యకు అన్యథాశరణంనాస్తి"అని గర్జించుతారు.యువతీ యువకులు చాలామంది యీగర్జనకుజంకక తిరుగబడుకాల సమీపించినట్లున్నది.

పంకజంలోకూడా మంచిసమస్యనే లేవదీసినారు. భర్తపిరికి. భార్యను మానభంగము చేయువారినుండి రక్షించుకోలేదు.పైగాభార్యను అపవిత్రనైనావు పోఅని తరిమివేయును. ఇదిముస్లిం క్రిస్తవసంఘాలలో విశేషంగాలేదు. ఈ ఆచారం హిందువులలో నున్నది. భార్యతప్పేమిన్నీ లేకున్నా బలవద్గమననమును పిశాచరూపులగు కామదానులుచేసిన భార్య అపవిత్రఅయిపోయిందని పంఘుమంటుంది సంఘానికిభయపడి యింటి

గ్రామపరిశ్రమల నిరూపణం

కర్త- మానికొండసత్యనారాయణశాస్త్రి
పుటలు- ౧౫౬.
వెల- ౧౨అణాలు కల్దారు
దొరకు చోటు- "వినయాశ్రమము, పొన్నూరుమీదుగా, గుంటూరు జిల్లా."

ఈగ్రంథము ఇంగ్లీషు మూలమునకు అనువాదము. జే సీ.కుమారప్పగారి ఆధ్యక్షతలో నాగపూరుపరగణాలో కావించిన పరిశ్రమల విచారణఫలితముగ నిందు వర్ణింపబడినవి గ్రామపరిశ్రమలనెట్లు వృద్ధిచేయవచ్చును. అనువిషయము ఇందు బాగుగా చర్చింపబడినది మనగ్రామాలహీనస్థితిని వర్ణించినారు తర్వాత ప్రభుత్వ నిరాదరణను గురించి విచారమును తెలిపినారు, తర్వాత గ్రామాలలో దంపుడుబియ్యం, బెల్లం, కోళ్ళు, వడుకుట, నేయుట, తేనెపరిశ్రమ, చాపలు నూనెతీయుట, విసురుట, వడ్రంగిపని, ఉన్నిపని మున్నగు బహు పరిశ్రమస్వరూపమును వర్ణించినారు. ప్రతిగ్రామ సేవాతత్పరుడును ఈగ్రంథాన్ని చదువవలెను.

వారున్నాఅంటారు. కాని భార్యచాటుగా వ్యభిచరించితే దానిని సంఘం బహిష్కరించదు ఈఅపసవ్యాచారాన్నే యీకథలో నిరూపించినారు చలంగారు. పంకజం తనభర్తనునిరసించుట తుదకు ఆసహ్యించుకొనుట సకారణంగానే ఉన్నది. వీరమ్మఅనేనాటికలో వ్యభిచారం పాటమరించింది అయినా అదియును ఒకవిశేషమగు నీతిని బోధించుచున్నది. యజమానులచీకటి తప్పు తప్పుకాదట, నౌకరులదిమాత్రమే తప్పుట! ఈ వ్యత్యాసమును బయటపెట్టినారీకథలో. చలంగారు మొదటి రెండునాటికలవంటి యితివృత్తాలకే ఎక్కువప్రాముఖ్యత నిత్తురు గాక-

దీక్షితులు కథలు

కర్త చింతాదీక్షితులు. ప్రకాశకులు నవ్యసాహిత్యార్క్సు. పోస్టుబాక్సు ౨౫౧౦ మద్రాసు. పుటలు ౧౦౪ వెల ౧౨ అణాలు.

ఇందు పది కథలున్నవి. చింతాదీక్షితులు చాలాకథలువ్రాసి ప్రసిద్ధిగాంచినవారు- వీరు మంచి భావప్రకోపము కలిగించు కథలు వ్రాయువారు- ఈకథలలో దాసరిపాట చాల గాంభీర్యభావము కలది: భార్యమృతిచెట్టిదే- గోదావరినవ్వింది- గ్రామసౌభాగ్యాన్ని పల్లెవారి అమాయకపు ప్రేమలను వెల్లడించునట్టిది. వెంచురాణి ఒకనవలగానే పెంచదగిన కథాసంగ్రహం. సుగాలీ కుటుంబము విషాదాంతం- కర్మను నేది ఉంటేదాన్ని స్థిరపరిచేగి- "వామహస్తం" మాకు బాగనిపించలేదు-

శైలివ్యావహారికం- వర్ణనలు నవీనములు- ప్రకృతివర్ణనలు చాలాగలవు వాటిని చదివినతర్వాత శ్రీశైలం పోవలెనని గోదావరీతీరాలలో సంచరించవలెనని పాఠకునికి బుద్ధి పుట్టుచున్నది. కేవలం శృంగారంతప్ప యితరము వ్రాయని కథకుల కిందు నేర్చుకొనదగినది కొంతకలదు.

నాటికాగుచ్ఛం-౨

కర్త ఆమంచర్ల గోపాలరావుగారు. ప్రకాశకులు నవ్యసాహిత్యార్క్సు మద్రాసు వెల ౭ అణాలు పుటలు ౧౦౪

ఇందురెండు వచన నాటకాలున్నవి ఒకటి మల్లమాదేవి ఉసురు రెండవది హిరణ్యకశిపుడు. మొదటిది బొబ్బిలియుద్ధ సంబంధమైనది. ఇందు విజయరాముని పాపారాయుడు సంహరించుట వర్ణితమైయున్నది. బుస్సీ, హైదర్, విజయరాముడు, పాపారాయుడు, వీరు ముఖ్యపాత్రలు- పాత్రపోషణ చక్కగా కావింపబడినది-

రెండవనాటకము హిరణ్యకశిపునిది- ఇందు హిరణ్యకశిపుని నాస్తికనిగాను సంఘసంస్కర్తగాను నిరూపించినారు. "ధ్వని"అను "పాత్ర" చేత నాటకప్రారంభమగును- ఇది ఊహాప్రపంచములో చేరునట్టిది. సుప్రసిద్ధ పౌరాణికగాథను ఆధునికంగా సమన్వయించుటకిందు ప్రయత్నము చేయబడినది- పౌరాణికగాథ లిట్లు మార్చుట బాగుండదని మా అభిప్రాయము-

మాసాపేట

జాగీరుదారుని రైతు పంట జప్తుచేయుట

(స్వ.వి) ౧౫-౨-౧౩౫౦ఫ.

మెదకుజిల్లా అందోల్ తాలూకాలో మాసాపేటయను జాగీరు శ్రీ మహమ్మద్ షఫీయద్దీన్ ఖాన్ గారిది కలదు. ఈ గ్రామము బందోబస్తు అయినను పాలనావిధానము నిరంకుశము. ప్రభుత్వశాసనముల ఏమాత్రము పాటింపబడవు. గత కొలది సంవత్సరముల నుండి దయామయులగు శ్రీ మనప్రభువుగారు రైతులకు, పన్నులో రెండు మూడు అణాలు మాఫీలనొసగి జాగీరుదారులును తమప్రజలకు మాఫీల ననుగ్రహించవలయు ననిను నొక్కవక్కాణించినను, మాఫీ నిచ్చియుండక, రైతులపై లేనిపోనిదండుగలమోపి యేదో రూపమున నజరానాలద్వారా పనములాగుచు తమను ఖ్యాతిగ నవలంబించువారు

ఉదాహరణకు, మొన్న నే గత రెండువారములనాడు మంగలిమల్లయ్యయను, నొక వ్యక్తిపైన ౨౦ సంవత్సరముల బకాయి ౨౦౦యా,కల్పించి నానాహింసల రెట్టింప ప్రయత్నించిరి కాని, బీదరైతు, తాను ప్రతివత్సరము ఎప్పటికప్పుడు పన్ను చెల్లించుచున్నాననియు. బకాయిఏమాత్రము లేదనియు, వానిబెదరింపులకు లొంగకయుండుటచే జాగీరుదారైనను తమపట్టుదలవదలక ఆ రైతు యొక్క సాలుపుట్టిఅంబాడా ధాన్యపుపంటను జాగీరువారికి ఏశాసనము ప్రకారము కాని బకాయీలరాబట్టుటకు జప్తుచేయుఅధికారము లేనన్ను తోనికొని తమస్వాధీనపర్చుకొనిరి. నిజముగ నొకచేళ రైతు బకాయిఉన్నచో క్రమపద్ధతిన వ్యవహారము జరిపి, తమబకాయి రాబట్టవలసియుండెను. కాని అట్లుజరుగక శాసనవిరుద్ధ చర్యలకు కడంగిరి. బీదరైతుప్రతోవ తెన్నుగానక అల్లాడుచున్నాడు. ప్రభుత్వమువారు విచారించదలచిన ఈలాటి దౌర్జన్యములు ఒక్కటికాదు వేలులభించును దయామయులగు ప్రభుత్వమువారు జాగీరురైతులపై తమ ప్రత్యేక కరుణాదృష్టిని ప్రసరించుట అత్యవసరము.

రేమిడిచర్ల

మద్యపాన నిరోధక సంఘ తృతీయ బహిరంగ సభ

(ఒకవిలేఖరి) ౧౯౩-౨-౧౩౫౦ఫ

శ్రీయుత దేవంభొట్ల రాధాకృష్ణమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతక్రింద ఈదినమున ఈగ్రామంలో గొల్లబజారున మాదుగుల బావివద్దనున్న ఖాళీస్థలములో ఈసభ సాయంత్రి నాల్గుగంటలకు ప్రారంభింపబడి ఆరుగంటలకు విజయవంతముగ ముగింపబడినది. సభలో సుమారు రెండు వందలమంది ప్రేక్షకులు పాల్గొన్నారు. ముందు జంతాలీస్ గారు సభముగిసేవరకు ఉన్నారు.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర కార్తీక బ॥ ౧౪

గురువారము

భూమి గిరవు బెంకు

దీనిని ఇంగ్లీషులో ల్యాండుమార్గేజ్ బెంకు అందురు. బ్రిటిషిండియా తెనుగులో భూమి తణఖా బెంకు. ఇది సంస్కృత, ఫార్సీ, ఇంగ్లీషు మిశ్రమ సమాసం. "తణ్ఖా" అంటే జీతం అని అర్థం. ఈపదం మార్గేజిఅనుదానికర్థమెట్లగును? మన తెనుగులో "గిరవు" అనుపదమును ప్రాచీనకవులు ప్రయోగించినారు. దానినే ఉర్దూవారు తీసుకొని గిర్వీ అంటున్నారు. మన తెనుగుపదాన్ని ఉర్దూవారు తీసుకుంటే మనవారు ఫార్సీపదాన్ని, అందును తప్పర్థముకలదాన్ని, తీసికొన్నారు. ఈచర్చ పదచర్చలెండి.

మన రాష్ట్రంలో ప్రభుత్వంవారు సర్కారీ బెంకులను పెట్టుచున్నారు. అప్పుడే ఒక ఉస్మానియా ప్రొఫెసర్ దానివిషయమై ఉపన్యాసాలిస్తున్నారు. ఒక ఇంగ్లీషుదొర నెలకు 3000 రూపాయీలపై ఏర్పాటైనారని విన్నాము. వారికి సహాయకులుగా ఒక సివిల్ సర్వీసు ఉద్యోగి రానున్నారేమో! లేకుంటే ఆ ఉస్మానియా ప్రొఫెసర్‌గారు "ఏమైనా సరే సివిలియనులు రారాదు" అని యెందుకన్నారు? కొంతమందికి జీవనోపాధి కలుగుతుంది అది సత్యం.

ఇక రైతులకేమి లాభమంటే వారికి అప్పులు దొరకును. అయితే రైతు బాకీలు ౧౦౦ కోట్లకన్న ఎక్కువటకదా! సర్కారువద్ద మాత్రము ౪ కోట్లకన్న ఎక్కువ నిలువకలదా? లేదు. అయితే యేమి. సర్కారువారిబాధ్యతపైన ౧౦౦ కోట్లమొత్తాన్ని మన జాగీర్దారులు, సంస్థానికులు, రాజులు, నవాబులు, అధికారులు, మార్వాడీలు, కోమట్లు, కోటీశ్వరులు, తమపై కాన్ని దాచిపెట్టవచ్చును. వారికి వడ్డీ కొద్దిగా ఎక్కువగా లభింపజేయవచ్చును. మార్వాడీ, కోమటి, దొర, పఠాణ్, అరబ్బు ఈజాతుల నుండి రైతులురక్షింపబడుతారు.వడ్డీనాగులు అను పీడచేత రైతు నాశనం అగుచున్నాడు. తొందరగా ప్రభుత్వంవారు ఈ సత్కార్యాన్ని ప్రారంభించి రైతులోకానికి ముక్తి దాతలగుదురుగాక.

— —

కీ. శే. రఘునాథరావుగారు.

మా కార్యాలయంలో ఇంచుమించు ౪ సంవత్సరాలకాలమువరకు సహాయ సంపాదకులుగా పనిచేసిన రఘునాధరావుగారు అకాలమృత్యువు వాతబడినారని సంతాపముతో వినాలసివచ్చెను. వారు సుమారుగా ౩౦ సంవత్సరముల వయస్సువారు. కొంతకాలమునుండి అనారోగ్యముతో నుండిరి. కాని ఇంత అకస్మాత్తుగా వారు చనిపోవుదురని అనుకోలేదు.

వారు దేశపాండ్యాలు. కొలనుపాక వాస్తవ్యులు. మంచి ఉద్రేకముకలవారైయుండిరి. దేశసేవాసక్తి అపారంగా ఉండెను. సహకారశాఖలో ప్రభుత్వమువారు ఇన్‌స్పెక్టర్ ఉద్యోగమిత్తుమన్నను వారు అంగీకరింపకపోయిరి. కాలిన్సుగారికాలములో సహకారశాఖలో ఉద్యోగులకందరికిని రెండునెలలు బోధలుచేయించుటకై ఒకతరగతి ఏర్పాటుచేసిరి అందు ఉద్యోగులుకానివారిని కొందరిని తీసుకొని బోధించిరి. అట్టివారిలో రఘునాథరావుగారొకరు. పరీక్షలో ఉద్యోగులు, అనుద్యోగులు అందరిలో వీరే ప్రథములుగా వచ్చిరి. వీరికి తెనుగులో మంచి పాండిత్యముండెను. ఉర్దూ ఫార్సీలో ప్రవీణులు ఇంగ్లీషు ఎఫ్. ఏ. వరకు చదివిరి. వీరుచాలసౌమ్యస్వభావులును నిరాడంబరులునునైయుండిరి. వీరి అకాలమరణమునకు మేము మా హృదయపూర్వకమగు విచారమును తెలుపుకొనుచు వారియాత్మకు ఉత్తమగతి లభింపజేయుటకై పరమేశ్వరుని ప్రార్థింతుము.

— —

ఇకనైన తెలివి వస్తుందా!

భారతదేశం ముసల్మానులు విదేశాల ముసల్మానులంటే పంచప్రాణా లప్పచెప్పుతారు కాని అవతలివారు మనసోదర ముసల్మానులపట్ల అదేవిధంగా ఆచరించుకోరాదా? ఆమాటలేనేలేదు. అరేబియాలో ఇబన్‌సౌదునానా రాజ్యాలమునస్మానులను పిలిచి మక్కాపవిత్రక్షేత్రముయొక్క పరిపాలనకై ఒక కమిటీయేర్పాటుచేయజొచ్చెను. అందరికంటే యెక్కువ గడబిడచేసింది భారతీయ ముసల్మానులు. సౌదుగారికితలనొప్పియెత్తి అందరినీ పంపివేసి తానే నిరంకుశాధికారం వహించెను. తుర్కీలో ఖిలాఫతు ఉండితీరవలె అని ఇండియాలో లక్షలద్రవ్యం ప్రోగుచేసిరి. లక్షల సభ్యులుచేరిరి. వేలసభలుచేసిరి. తీరా గట్టెక్కినతర్వాత తుర్కీవారు "ఖిలాఫతును" ౨ గంటలలో ఉద్వాసనచేసిరి. ఈజిప్టులంటే మనవారికి చాలాప్రీతి- ఒక యీజిప్టు పెద్దమనిషి ౩ యేండ్లక్రిందట ఇండియాకువచ్చి మన భారతీయ ముసల్మానులను తీవ్రంగాతిట్టిపోయెను తుర్కీలో భూకంపం అయితే భారతీయముసల్మానులు లక్షలచందాలు పం పిరి. స్పెయిన్‌లో భూకంపం అయ్యెను అచ్చట ముసల్మానులే ఎక్కువచచ్చిరి. ఒక్క ముస్లింరాజ్యమైన ద్రవ్యంకాని చందాలుకాని వసూలుచేసి పంపెనా? మనంమక్కామదీనాగోష్ఠకు పైకంఇస్తాము లండనుమసీదుకు పైకంఇస్తాము. పాలస్తీను అరబ్బులకు అపారంగా సహాయంచేస్తాం. అంతచేసినా మనముసల్మానులనెవ్వరు సహాయంచేస్తారు? ఈరాక్ ... యుద్ధంలో భారతీయముసల్మానుల రక్తంతో ఈరాఖు ... ఈరాఖునుండి ... భారతదేశమునకు విక్రయం అవుతవి. కొంతకాలమునుండి ఈరాఖువారు ఈదేశంలో ప్ర...దుకుచున్నారు.కాని ఈరాఖులో భారతీయులకు స్థానంలేదు. మనదేశం టాకీలను అచ్చటికి రానీయరు. మనం పట్టిమొరటు జంగ్లీలమని వారు తలుస్తారు. బొంబాయిలో చీకటి పడినవెంటనే పెద్దపులులు వీధులలో తిరుగుతవట. ఈదేశంలో నీరు త్రాగు తేచాలు రోగాలువస్తవట. ఆడువారు భర్తశవాలపై పడికాలి భస్మమౌతారట. ఇట్టిభావాలువారిలో వ్యాపించినవి. ఇంగ్లీషు టాకీలుకొన్ని గంగాదీన్, డ్రం, ఇండియాస్పీకు అనేటాకీలు, ఈతప్పుడుప్రచారం చేసినవి. మరి మన టాకీలకు స్థానంలేకుండా చేయబడింది. ఇతర భారతీయులమాట అటుండనీ. సోదరముసల్మానులు కదా అనియైనా భారతీయ ముసల్మానులకు "ముసల్మాన్ వసుధైక కుటుంబకం" అనే సూత్రం బాగా ఒంటబట్టిందనియైనా, ఇతర దేశాల ముస్లింసోదరులికే ఆపత్తువచ్చినా దరిద్రులైన భారతీయముసల్మానులు అందరికన్న ముందు ఆదుకొంటారుగదా అని యైన ఈరాఖువారికి అభిమానముండవద్దా? వారికి హిందువొకటే ముసల్మానొకటే. "ఏవు హిందుస్థాని ముసల్మాను వావహ్వా" అని పకపకానవ్వుతారు ఒక హిందుస్థానీముసల్మాను- "కాదయ్యా భాయూ నేను హిందుస్థానీ ముసల్మానుకాను" అని చెప్పుకొనవలెను నచ్చిందట! పాకిస్థాను వారుగారా! ... ఇస్లాం కలుగుకనే నుస్తానా ... ముసల్మానో ... ఏను కొండి. ... మొదలు చక్కబెట్టుకొండి. మీరు ఆభాలుకారు. మీరు నాకు ... లాముల లే! అని విదేశ స్వతంత్ర ముసల్మానులనుచున్నారు

═ —

యస్. యస్. రెడ్డిగారికి సన్మానము

నాందేడు శిక్కులు గౌరవించుట

యస్. యస్. రెడ్డిగారు నాందేడులో రెండు సంవత్సరాలనుండి జిల్లా పోలీసు మొహతెమీముగా పనిచేయుచు ఉండినారు రెండుమాసాల క్రిందట నాందేడులో ఖూనీలు, లూటీలు, పగటిదోపిళ్ళు, స్త్రీలమానభంగాలు, ఎన్ని ఘోరాలు ఊహించుకొవచ్చునో అన్ని జరిగియుండెనవి అభియోగాలు తేబడి జరుగుచున్నవికదా, అట్టి నాందేడును వారిశక్తికొలది యీరెండేండ్లనుండి కాపాడినారు. యస్. యస్. రెడ్డిగారుఇదివరకే యేజిల్లాలో పనిచేసినారో ఆజిల్లాలోవారున్నంతకాలం ఏకలహాలున్నూ లేకుండుట గమనింపదగినవిషయం కాని ఈయొక్క నాందేడులోనే యీనాటికి ఈ నిర్బంధనం కలిగింది, అప్పుడున్నూ వీరు తమ ప్రాణాలను గూడా లెక్కచేయకుండా స్వయముగా ఘోరాలుజరిగేరంగంలోని దుముకి యీ ఘోరాలనెక్కడికక్కడనే అర్పివేసినారు, ఈ కారణాలచేత వీరు సర్వజనప్రియులైనారు. మతద్వేషపు వాతావరణంలో తాత్కాలికంగా వారంటే అసహ్యంచుకొను వ్యక్తులుంటే అది ఆశ్చర్యం కాదు.

ఇదియిట్లుండగా ఏంకారణమో యేమో వారికి ఆజిల్లానుండి సెలవుపైపంపినట్లున్నూ వారికిరైల్వే బస్సులలో, లేక రోడ్డుపైననే యేదో అది స్పష్టం కాలేదు. నౌకరీ ఏర్పాటైందనిన్నీ వదంతులు బయలుదేరినవి. ఏట్లయితేనేమి వారు నాందేడు నుండి వెళ్ళివచ్చినారు వచ్చే సందర్భంలో నాందేడుసిక్కులు వారికి సన్మానముచేసినారు. గురుద్వారముకద్ద చాలమంది ఉత్సాహముతోచేరిరి. వారికర్పించబడిన సన్మానపత్రంలో ఇట్లుచెప్పబడినది. "పూర్వము అసఫ్‌జాహీ వంశీయులకు గొప్పసేవలు చేసియుండినట్టి సర్దారుల వంశములో మీరుపుట్టినసంగతి మాకందరికిని తెలియును- ఆత్మీయులైనవారలపై కటాక్షవీక్షణములకు తాముపాత్రులైతిరి- ప్రభుత్వమువారు తమకు బాధ్యతగలఉద్యోగము నిచ్చిరి- తాము ఈజిల్లాకు అధికారమును చేపట్టినప్పటినుండి ప్రభుత్వోద్యోగులు ఎట్టిపక్షపాతము గాని లేక యుండవలెననుసూత్రము నవలంబించి కష్టపరిస్థితులలో తెలివితోను నేర్పుతోను పనిచేసియున్నారు- అందువల్ల శాంతిఏర్పడి ప్రజలకు ధైర్యము కలిగెను."

సన్మానపత్రములో తుదకు రెడ్డిగారు వదలిపోవుచున్నందులకు సిక్కులకు విచార మగుచున్నట్లు తెల్పబడెను. అటుతరువాత రెడ్డిగారికి కృపాణమును, వస్త్రాను గౌరవముతో నిచ్చిరి- యస్-యస్-రెడ్డిగారు వాటినిగ్రహించి తగిన వినయమున ప్రత్యుత్తరమొసగిరి-

సన్మానపత్రముపై గురుద్వార అధికారుల సంతకములుండెను-

— —

గద్వాల దత్తస్వీకారోత్సవము

"శ్రీరాజాకృష్ణ రామభూపాల్ బహద్దూరుగారి దత్తస్వీకారము ఈవిక్రమకార్తీక బ ౫ లు బుధవారము గద్వాలపట్టణములో నగరములో ను గొప్ప కన్నులపండుగ అతిశోభాయమానముగానుండెను.

శ్రీమహారాజ గద్వాలసామ్రాజ్య విభవకలిత అంత సింహాసనుండు శ్రీ సీతారామ భూపతియందు పరలోకము చెందినపిదప గద్వాలసంస్థానం కోర్టుఆఫువార్డుసులోనుంచబడెను. ౧౯౨౫ సంవత్సరం ఫిబ్రవరి జనవరినెలలకు రక్తాక్షిపువ్వుమాఘములలో మద్రాసురాజధానిలోని ప్రజసహా గద్వాలసంస్థానం శ్రీమహారాణిగారిక్రింద నే రాజ్యపరిపాలన జరుగవలయుననియు, ఆమెకొమార్తెలలో జ్యేష్ఠదౌహిత్రుని దత్తపుత్రునిగ స్వీకరింపవలెనని శ్రీ రాజాగారి వంశవృద్ధికై గద్వాలసంస్థానము పరిపాలనా నిర్వహణమునకై "చిరంజీవి రాజాకృష్ణరామభూపాల్ బహదూరుగారిని సంస్థానాధిపతులుగ ఏర్పరచిరి

ఈ మహోత్సవమునకు అనేక ప్రజలు,దివ్యజనులు రాజబంధువులు, బంధుమిత్రాదులు వచ్చియుండిరి. పట్టణములో యెచ్చటచూచినను శ్రీరాజాగారికి దీర్ఘాయురారోగ్యములు భగవంతుడు ప్రసాదించుగాక", శ్రీమహారాణిగారికి దేవుడు దీర్ఘాయువు ప్రసాదించుగాక" ఇత్యాదివాక్యతోరణములు పట్టణమంతయు అలంకరించబడియుండెను. సమస్తవర్ణములవారికి మర్యాదపురస్సరముగ భోజనవసతులు యేర్పరచబడి యుండెను.

ఇట్లు
పుల్లాపంతుల రామచంద్రయ్య
యుక్త అంగరి ఖుష్ణు కా ... ...
... ౨౦-౧౧-౪౦

— —

సీమటపావు

హైదరాబాదు (దక్కన్), ౨౦-౧ ... అంటుచేత హైదరాబాదు నగరంలో వల్లులలో నీరు పగలుగంటనుండి సాయంత్రము ౩గంటలవరకు బాగుచేయబడును రాత్రి ౧౧ నుండి తెల్లవారు ౫గంటలవరకూనా ఆవిధంగా బందుచేయబడును-

— —

పిట్టలచంపబోయి తామేచచ్చినారు

హైదరాబాదు [దక్కన్], ౨౨-౧౧-౪౦

హైదరాబాదునుండి నవాబులు అధికారులు ఎప్పుడున్నూ సికారికిపోతూఉంటారు.కొందరికి "స్నైప్"అనేపిట్టలు చాలాఇష్టం. మన తెనుగులో వాటినేమంటారో, అవి ఊరపిచ్చుకలంత ఉండును. సన్నని పొడువు ముక్కులు కలవై యుండును- వాటిమాంసం చాలారుచిగా ఉంటుందట- ఈపిట్టలు విశేషంగా నీటి చెరువులవద్దఉండునట- హైద్రాబాదుకు ౧౫మైళ్ళదూరం రామచంద్రాపురం చెరువున్నది- గతవారంనాడు మెదకుతాలూకాలో గోమఠం జాగీర్దారు అయిన నవాబ్ మెహిదీఅలీఖానున్నూ, అతని కొడుకులున్నూ తుపాకులు మెడనువేసుకొని ఈ స్నైప్ పిట్టలశికారికి ఆచెరువుకుపోయినారు-ఒక కొడుకు ఒకపిట్టలుకాల్చినాడు- ఊరపిచ్చుకపై బ్రహ్మాస్త్రమంటే యిట్లాంటిదే. ఆపిట్ట చెరువునీటిపైపడింది- దానిని తీసుకొందామని ఒకకొడుకు నీటిలోకిపోయి అచ్చటి నాచు తీగలలో ఇరుక్కొన్నాడు. చస్తినిరాఅని కేకలువేసినాడు వాని సోదరుడు నీటిలోనికిపోయినాడు వాడున్నూ నాచులో ఇరుకుకొని చావుకూతలేసినాడు. తండ్రి యిదిచూచి దబదబా నీటిలోనికిపోయినాడు తానున్నూ ఇరుకుకున్నాడు ముగ్గురూ మునిగి చచ్చినారు.

— —

కాలక్షేపం

— —

రామయ్య: నమస్కారాలుస్వామీ.

వెంకటరావు: నమస్కారాలు అయ్యాగారు,

బ్రహ్మయ్యశాస్త్రి: సామ్రాజ్యమస్తు. ఏమివిశేషాలు మహారాజా? యుద్ధం ఎంతవరకు వచ్చింది?

రామయ్య: అవునుపంతులు, ఎవరిదిపైచెయ్యి?

వెంకటరావు: ఇంకాఏంచెప్పటట్టులేదు.

రామయ్య: దినంవార్తాపత్రికలుచదువుతరు కాని మాకేమిచెప్పరు. యేంచదువు కుందామంటె తెలియదు, అదిగాక మొదటినుంచి పత్రికలు చదువకపోతిమి ఇప్పుడు చదువుతే తెలిసేటందుకు.

వెంకటరావు: ఇవాళ్ళరేపు.. ......

బ్రహ్మయ్యశాస్త్రి: అసలుయుద్ధమెందుకుమొదలయింది. "యుద్ధకాండము లో పండెములేమి?"

రంగారావు: "సీతకుఅగ్నిపరీక్ష" అయినట్టుందే! ఈ"సమిష్టిక్షేమవిధాన"మేమిటో!... ముఖ్యంగా "సాంత్య వనిత" ఇంతతెచ్చింది.

బ్రహ్మయ్యశాస్త్రి: ఎంతయినాఆఖరుకుమహాభారతమతోధర్మస్తతో జయమన్నట్లు బ్రిటిషువారికే జయంతప్పదు ...

రామయ్య: మీరనేదొక్కటి తెలియదు, ఎవ్వరు చెప్పరు.

వెంకటరావు: తెలుసుకోవాలంటే ఒక పనిచేయి, అందరికి అర్థమయ్యేటట్టుసులభంగా రాసిందొకపుస్తకం.

రంగారావు, Boringగాఉంటుందేమో?

వెంకటరావు: లేదు లేదు, చాలా రసవంతంగా ఉంటుంది. ......రూ-౫-౦ టికెట్లు "ఆంధ్రకేసరిగ్రంథమాల సుల్తాన్ బజారు హైద్రాబాదు"కు పంపిస్తే పుస్తకం మరి బడ్ అయి మీయింటికి వస్తుంది. కావలిస్తే ఏజన్సీకూడ సుకో, పుస్తకంఒక్కంటికి మూడో నాల్గో పైసలుయిస్తారు ... ఆ పుస్తకం ... భాగం కూడ తయారయింది, అదికూడ కొంటినాయనా అన్ని సంగతులు తెలుస్తయి-

బ్రహ్మయ్యశాస్త్రి "వ్యూహబలం"ఎట్లున్నదో! 'రెండుయుద్ధం' ఉందా?

రంగారావు "చలికాలపుయుద్ధం (ఫోన్ని పతనం)"గూడా ఉన్నదండీ!

బ్రహ్మయ్యశాస్త్రి: అయితే నేనూ ఒకపుస్తకం కొంటు.

వెంకటరావు: త్వరపడండి ఆపుస్తకాలు దొరకవు, చిటికెలమీద అమ్ముడుపోతయి.

రామయ్య పుస్తకంపేరేమిటి అంటిరయ్యా?

వెంకటరావు: 'రెండో ప్రపంచ యుద్ధమా'?

అమెరీగారికి భారతజాతి సమాధానము

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో అమెరీగారు చేసినప్రకటనకు ఇపుడుకాంగ్రెసు అవలంబించిన సత్యాగ్రహమే సమాధానము. అని సత్యాగ్రహి శ్రీ శేషసాయిఖాన్ కాంగ్రెసు అధ్యక్షులైన మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు కరాచీనుండి పత్రికలకు విశేషములు చెప్పిరి.

అమెరికానుండి బ్రిటనుకు సహాయము

బ్రిటిషు రాయబారి ప్రచారము

అమెరికాసంయుక్తరాష్ట్ర ప్రధాననగరమగు వాషింగ్టనునగరమందు బ్రిటిషు రాయబారియైన లార్డులోథియన్ గారు ఇటీవల ఇంగ్లాండునుపోయియుండి తిరిగిఅమెరికాకుచేరుకొన్నారు, వారు న్యూయార్కులో నవంబరు ౨౩వ తేదీన దిగినపుడుపత్రికలవిలేఖరులువారిని ప్రశ్నించగా వారలతో లోథియన్ గారిట్లుచెప్పినారు.

“ముందువచ్చుసంవత్సరము కష్టమున్నది. మందుసామగ్రి, ఓడలు, విమానములు — ఇవ్వివి మొదలైనయుద్ధసహాయము బ్రిటనుకు అవసరము బ్రిటనుకున్న ధనసంపత్తులు ఖర్చైపోవచ్చినది. ఉన్నంతవరకుబంగారము ఋణముగావచ్చినసోనము చాలామట్టుకుఅయిపోయినట్లే. గొప్పదగ్గర సంకటపు లెక్కలలో ఈసంగతికనపడుచున్నది. అందువల్ల వచ్చేయేటయాతన్నేపశ్న ముఖ్యమైయున్నది. అమెరికాసహాయమువల్ల తృప్తికలిగినది ఆరంభాలదేశమువారు. ఇంగ్లాండులోనేను జర్మనీ బ్రిటనుకు కావలసినసరకులుచేరకుండ ఆటంకపరచవచ్చును. అందువల్ల ఈదిక్కుకొనుగొనుటకు బ్రిటనుకు ఓడలుఎక్కువ అవసరము.

గ్రీసులో ఇటలీ అపజయములవల్ల సంధికై అధిప్రేరణపడునాయనప్రశ్నకు లోథియన్ గారు “దానినాటంకపరచుటకు నే నేమీచేయను” అని చెప్పిరి.

లోథియన్ గారు వెంట వేషింగ్టనుకుపోయిరి బ్రిటనుకు ఎక్కువసహాయమును సంపాదించుట వారియుద్దేశమని అనుమానించవచ్చును.

డా. పట్టాభిసీతారామయ్య పంతులుగారి షష్టిపూర్తి

సికింద్రాబాదు, నవంబరు ౨౪

నేటిదినం శ్రీయుతపంతులుగారి షష్టిపూర్తి మహోత్సవసందర్భములో సికింద్రాబాదు వాస్తవ్యులు శ్రీయుత బందికవి వెంకటనారాయణగారి అధ్యక్షమున సమావేశముజరిపి, డాక్టరుగారి జన్మతిథాంగభ్యనేటవరకు జరిగిన సుగుణంబులు కొనియాడుచు యిష్టాగోష్టిగా మాట్లాడుకొని వారిఛాయాచిత్రమునకు పుష్పమాలాలంకృతులనుచేసి హృదయపూర్వక వందనములు తూయాసందేశము పంపుకోడమయినది.

ఇట్లు
శనివారపు లింగయ్యశాస్త్రి
నిజామాబాదు
(ముకాం సికింద్రాబాదు)

స్టేటు బెంకులు

ఈసంవత్సరంఋణవ్యయము అంచెనాలో హైద్రాబాదుప్రభుత్వంవారు స్టేటుబెంకులను ఏర్పాటుకై ప్రత్యేకించినారు. ప్రభుత్వంవారు ఒక భూమి గిర్వీ బెంకు స్థాపించనున్నారు. దానిద్వారా రైతులు ఋణాలను పరిష్కరించి రైతులకప్పులిచ్చి రైతులబాధ తొలగింపనున్నారు. రైతులఅప్పులు ౧౦౦ కోట్ల రూపాయీలని ఒక చోట్ల అంచెనా వేయబడినది.

నిజామాబాదులో చలిజ్వరాలు

నిజామాబాదు చుట్టుపట్టు గ్రామాలకు గుడకల్లు బోర్గం, బడాస్వాదాలో తీవ్రమైన మలేరియాజ్వరాలు వ్యాపించినవి. ఆప్రాంతాలకు పోవువారు తొందరగా తిరిగి వెళ్ళిపోవ్రటు క్షేమకరము.

పరిపూర్ణ పురుషజీవితము గడుప మీరు కోరరా?



మానవులకు వివాహకరములగు విషయములన్నిటికంటె పుర్యయము కేసుడుట చాల భయంకరమైనది. చిన్నతనమునందలి పొరపాటువల్లను, అతిసంభోగమువల్లను, దేహసంబంధమగు యితరకారణములవల్ల కలిగిన బలహీనతను పోగొట్టుటకు శాస్త్రోక్త పద్ధతిగా మలాం తయారుచేయబడినది. సర్వసంపత్కరమును కావ్యతముగా పోగొట్టి సరసాహ్యయువులను బలపరచును.

మలాం

(తైలము పైపూతకు)

యీ తైలము తాత్కాలికముగా ఉద్రేకమును కలిగించునదికాదు. దీని గుణములు శాశ్వతముగానుండును. నరములసంబంధము చెడినవారికి పరమౌషధముగా ఎంచబడుచున్నది. జీవితమునందలి నిస్పృహను విడిచి వివాహజీవితసౌఖ్యము ననుభవింపుడు.

ఒకబుడ్డీ రు 5/- వి. పి. 0-8-0 ప్రత్యేకము

డి. జె. పారేఖ్ అండ్ కో., హైదరాబాదు & సికింద్రాబాదు:
జీ. బాలాభాయ్ అండ్ కో., 260, మైనాబజార్ రోడ్, మదరాసు.
పార్వతీలాల్ అండ్ సన్సు, 61, అర్కాటు శ్రీనివాసాచార్ స్ట్రీట్, బెంగుళూరు సిటీ.

చైనీస్ మెడికల్ స్టోర్ (స్థాపితము 1930)

హెడ్ ఆఫీసు:- 28, పోలోస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

బ్రాంచిలు: — అహమ్మదాబాదు, ఢిల్లీ & కలకత్తా.

ఆర్యసమాజస్థాపన

కృష్ణాక్ష
.... ముదిగొండవారు మూర్చాపే ఊతాలుకాలో ఆర్యసమాజస్థాపన మహాత్మా నారాయణస్వామిగారిచే స్థాపింపబడెను. .... దర్శనములో వేదమువాదాపు (౪౦) ఆర్యసమాజప్రథమోత్సవ సభ్యులైనందరము ప్రారంభించిరి. మరియు చుట్టుపట్టు గ్రామములను .... జనులువిచ్చేసియుండిరి .... ప్రత్యేకముగా .... ఆర్యసమాజ ....

ఇట్లు
.... ఆర్యసమాజమంత్రి
ఓ. ఇల్లారెడ్డి.

ప్రొఫెసర్ శర్మగారు

సికింద్రాబాదులో పోయిన ఆక్టోబరునల తేదీన శావ్రసాదేవ్ మార్గ మహారాజుపేట్ గారి సాలులో జరిగినసభయందు బంగారుపతకము, షీల్డు బహూకరించబడిన ప్రొఫెసర్ శర్మగారు ఇపుడు సికింద్రాబాదునుండి హైదరాబాదునగరంలో మొజంజాహిమార్కెటు రెప్పరెంటుకు చేరినారు.

బ్రిటిషువైఖరి మారలేదు

అమెరీగారి ప్రకటనపై రాజగోపాలాచారిగారి అభిప్రాయము

మద్రాసు, నవంబరు ౨౧

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఇట్లుప్రకటనచేసినారు.

నిష్కర్షోదిరించాయనన్నట్లు ఇండియాగవర్నరుజనరలున్నూ, ఇండియామంత్రిన్నీ చేసిన దీర్ఘప్రకటన భారతీయులమనసులలో ఇంతవరకు సందేహాస్పదముగావుండినదో దానినిఇప్పుడుతొలగించవలెను. వారుమనసహకారముకోరలేదు. మన వస్తువులను మనద్రవ్యమునుమాత్రమే అమితముగా కోరుచున్నారు. భారతజాతీయజీవితము బ్రిటనుయొక్క దయాధారపడివుండవలెనని వారికోరిక. సహగమనఆచారమునుఅనుసరించే హిందూసతిలాగ భారతదేశముఏలాటిస్వతంత్రజీవితాశయమును పెట్టుకొనకూడదు. ఇక్కడ భూమియున్ని, పండించి అన్ని తినుపదార్థములను ఇతరవస్తువులను సమకూర్చగలిగినంత ద్రవ్యమునంతయు ఇచ్చివేసి యుద్ధములో, జయముపొందినకీర్తి అంతా బ్రిటిషుపాలకవర్గమునకు విడిచిపెట్టవలెను. నూరుసంవత్సరాలకుపైగా ఈదేశముపరమస్వాధీనములోవుంచుకొనియున్నవారు ఈదేశరక్షణవిషయములో తమవిధినినిర్వహింపజాలకపోయిరని స్పష్టముగా రుజువయినప్పటికీ, ఈఅభిషుపుడియలోకూడ, భారతదేశప్రజలు తమదేశరక్షణబాధ్యతను తీసుకోకూడదు. బుద్ధిపూర్వకముగాచేసిన అవకతవకవ్యవహారాలవల్ల ఏర్పడిన నిస్సహాయస్థితినే ఇప్పుడు ఇంతను ఈఅన్యాయమునాగుచుండుటకు సాకుగాచెప్పుచున్నారు.

బ్రిటిషు యుద్ధాశయాలను స్పష్టంగా నిర్వహించవలసిన బాధ్యత తమకుతనసెత్తిమీదపడిన చర్చిల్ ప్రధాని క్రైస్తవమతము ప్రజాస్వామ్యము, మానవవ్యక్తిత్వము, నూతనవ్యవస్థ, మొదలయినవిషయాలను ప్రసంగించవమానివేసి ఈయుద్ధము బ్రిటిషు రాజ్యసంరక్షణకోసమేఅని, ఈఆశయానికిమించి ఇంకనుఎక్కువవిచారము ఇప్పుడు పోవలసిన అవసరములేదనీ, నిర్మొగమాటముగా అనినాడు,

మొన్న మొన్న మంత్రులుగాను ప్రధానమంత్రులుగాను ఉండినవారుకొందరు ఇదివరకే జైలులోవున్నారు. ఇదివిపరీతవిషయముకాబట్టి ప్రజలలో ఆలోచనపుట్టించవలెను. ప్రస్తుతశాసనసభలు ఇప్పటికికూడా వారిపట్లపూర్తి విశ్వాసముకలిగివున్నవి. ఇప్పుడుక్రొత్తగాఎన్నికలుజరిగినట్లయితే వారినేరాజకీయవర్గముకోరునుకాని ఇతరులెవ్వరినీకోరదు. నిజముగాఅధికారములో ఉండవలసినవారు ప్రస్తుతము అధికారములో వున్నవారిచేత జైలులోవుంచబడిన ఈవైపరీత్యమునకు కారణమేమిటి?

రాజ్యాంగప్రతిష్టంభన ఏర్పడినప్పుడు నేనుబ్రిటనుపక్షవాదిగావుండువాడనని ఒప్పుకొనుచున్నాను. నేనుఅందుకొనరానిఆశలు పెట్టుకొనేవాడనుకాను. మద్రాసురాష్ట్రపరిపాలనలో నాతోవ్యవహరించినవారికి ఈవిషయముతెలుసును. నేను బ్రిటిషువారిపై ద్వేషముగలవాడనుకాను. ఉభయపక్షాలకోర్కెలను సమాధానపరచుటకు ఎంతోప్రయత్నించినాను. కానిప్రతిక్షిప్తపమయములోను బ్రిటిషుప్రభుత్వమున్నూ, వారిప్రతినిధులున్నూ, ఈప్రయత్నాలన్నిటినీ వ్యర్థంచేసిరి. తమ అధికారము వదలుకొనుటకుగాని, కొంతవరకయినను తగ్గించుకొనుటకుగాని, వెంట్రుకవెడల్పునంచీ ఇష్టములేదని ఇప్పుడుస్పష్టపడింది. దానికిమనము ఎల్లప్పుడూ లోబడిఉండజాలము. దౌర్జన్యమార్గమును అనుసరింపజాలము. అయినప్పటికీ, మనఅసమ్మతిప్రపంచానికి బాగాబోధపడులాగ ప్రవర్తించవలెను. ఈయుద్దేశ్యముతో నేమంత్రులూ, స్పీకర్లూ, డిప్యూటీస్పీకర్లూ, నగరకార్పొరేషనుల అధ్యక్షులూ, జైలుకువెళ్ళినారు. ఇంకా వెళ్ళుచున్నారు.

సింధు సమస్యా పరిష్కారము

మౌలానా అజాదుగారి విజయం

సింధురాష్ట్రములో వివిధనాయకులతోఆలోచించి క్రొత్తమంత్రివర్గానికై ఏర్పాట్లుచేసి, కాంగ్రెసుఅధ్యక్షుడగుమౌలానాఅబుల్‌కలాంఆజాదుగారునవంబరు ౨౦వతేదిన గావించిన ఒకదీర్ఘప్రకటనలో "సింధునుండివెళ్ళిపోవునపుడు నేనునా ప్రయత్నములో విజయమందితిననియు సింధురాష్ట్రంలోశాసనసభలో అన్నిపార్టీల సహాయముగల మంత్రివర్గమును స్థాపించితిననునమ్మకముతో పోగలుగుచున్నాననియుప్రకటించగలుగుచున్నాను" అని తెల్పినారు.

అసెంబ్లీలోకాంగ్రెసు సభ్యులకు ఆజాదుగారిట్లుచెప్పినారు. "కాంగ్రెసుశాసన సభ్యులంరరును సాధ్యమైనంతత్వరలోజైళ్ళలో జేరియుండవలెనని నేనుకోరుచున్నసమయంలో, సింధులో పరిస్థితినిగమనించి నేనుదానికివిరుద్ధమైనచర్యలో పనిచేయవలసివచ్చినది ఈబాధ్యతను నేనుస్వయముగామీదవేసికొంటిని. ఆరాష్ట్రములోనిప్రత్యేకపరిస్థితులలో ఈబాధ్యతను వదలుకొనుటమంచిదికాదు. ఒకచేసమయమున పరస్పరవిరుద్ధములగు రెండుమార్గములను అవలంభించుట అసాధ్యము. కాబట్టి సింధులోపరిస్థితులవల్ల రాష్ట్రప్రభుత్వనిర్మాణమందుపాల్గొనుట తప్పనిదగుచో, మనము అసెంబ్లీలోనుండి సాధ్యమైనంతవరకు మంత్రివర్గమునకుతోడ్పడుటకు సంకోచించకుండుట అవసరము. సింధుఅసెంబ్లీ సభ్యులను, అఖిలభారత కాంగ్రెసు పరిషత్తులోని సింధురాష్ట్రీయులను శాసనోల్లంఘనముచేయరాదని నేనాజ్ఞాపించియున్నాను. అసెంబ్లీలోకాంగ్రెసుసభ్యులు స్వతంత్రమునుసూచించు విమర్శలను మాత్రమేచేయవలెనని, మరియు వారలు ఇప్పుడేర్పడుచున్న మంత్రివర్గమునుబలపరచవలెను. అసెంబ్లీవెలుపల రాష్ట్రీయకాంగ్రెసు సంఘము ప్రధానముగ నిర్మాణకార్యక్రమాన్నిమాత్రమే, ముఖ్యంగా, హిందూముసల్మానుఐకమత్యము శ్రద్ధతో సాధించుచుండవలెను".

గాంధి మహాత్మునితో చైనా రాయబారి సంభాషణ

విరుల్ కేషక్ గారినుండి లేఖ

హైదరాబాదులో కాలక్షేపము

"చైనీస్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్" అను సంఘముయొక్క అధ్యక్షుడగు తాయ్ చితాల్ గారును, వారితో వచ్చినవారలును నవంబరు 23 వ తేది సాయంకాలము సేవాశ్రమములో గాంధి మహాత్మునితో ఒకగంటకాలము సంభాషించిరి. వారు మహాత్మునికి చైనాజపానుల యుద్ధములో ఇటీవల జరిగిన సంగతులను తెలియబరచినట్లు కనబడుచున్నది. మార్షల్ చియాంగ్ కేషేక్ గారు గాంధిమహాత్మునికై ఇచ్చిపంపిన ఒక లేఖను కూడ వారు మహాత్మునికిచ్చిరి. తర్వాత వారు హైదరాబాదు [దక్కన్]కు బయలుదేరి నవంబరు 24 వ తేది ఉదయము చటికి చేరిరి. వారు ఔరంగాబాదు మహాపుటకై వచ్చిరి ఔరంగాబాదులో అజంతా, ఎల్లోరా గుహలను చూచి బొంబాయికి పోగలరు

నెహ్రూగారిని వదలుడు

బెయిల్స్ ఫర్డు ఉపన్యాసము

'పండిత నెహ్రూగారు మనకు నమ్మకమైన మిత్రుడని మనము భావించదగును. వారిలో అటి భారతీయు డెవడేని ఖైదుచేయబడినచో, తాముత మచేతులలో ఒకదానిని వీపుమీద కట్టివేసి పోరాడుచున్నాము ౦ బ్రిటిషు ప్రజలు తల చగలరు" అని లండనులో ఇండియాలీగుయొక్క ఆధ్వర్యమున హోల్బార్న్ హాలులో నవంబరు 23 వ తేదిన 'నెహ్రూ గారిని విడుదల చేయుటకై' చేరినసభలో మైకేల్ ఫుట్ గారుచెప్పిరి.

హేరాల్డ్ బ్రెయిల్స్ ఫర్డు గారుపన్యసించుచు భారతదేశమందు భారతప్రభుత్వమునకు జనసామాన్య సహాయము లేదని చెప్పిరి ఛేంబర్లేను గారి కాలములో భారతదేశముకూడ యుద్ధములో చేరినదేశమని మామూలుగా చెప్పినట్లే ప్రకటనచేసిరి. ఇప్పుడు వైస్రాయిగారు ఆయవ్యయపత్రమును సర్టిఫైచేసి గాని చెల్లునట్లు చేయలేక పోవుటమాచినచో ఆ ప్రభుత్వమునకు ప్రజల అభిప్రాయము వ్యతిరిక్తము గానున్నదని రుజువైనది. కాంగ్రెసుకు న్యాయమైన సూచనచేయగా అదినిరాకరి ఇపడివని యుద్ధమంత్రివర్గములో నొకరు తనతో చెప్పినారని బ్రెయిల్స్ ఫర్డు గారు చెప్పిరి. కాని అయిన్వదలచిన దానిని పరిశీలించగా, నిజముగా అధికారమును అప్పగించు మాట ఏమియు అనుకొనలేదనియు, అధిక సంఖ్యాకుల నిర్ణయమునతిరస్కరించు శక్తిని అల్పసంఖ్యాకులకు ఇవ్వబడినది ము స్పష్టమయ్యెను. "మనమిప్పుడు యూరపు స్వాతంత్ర్యమునిప్పించుటకు ఆర్యులము కాము భారతదేశము స్వతంత్రమైనపుడే మనమర్హులమగుదుము' అని బ్రెయిల్స్ ఫర్డు గారు చెప్పిరి.

పార్లమెంటుసభ్యుడగు సిల్వర్మాన్ గారుపన్యసించుచు సమీపప్రాచ్యములో ముఖ్యముగా మధ్యధరాసముద్రము నాముకొని తూర్పుగా నున్న దేశాలలో స్థితియంతయు భారతీయ సేనలపై ఆధారపడియున్నది, చర్చిలు గారు మొన్న మొన్న నే నిర్బంధముగా ఇటాలీయ సేనలలో చేర్చుకొనబడినవారలను పేలవచే వననియు. బ్రిటిషువారి నుండి తమస్వాతంత్ర్యమును బలాత్కారముగ గాని ఊడదగుంజాకొవలేనంత ఆవసరు తానెమధవించియుండుటచే ఇర్లండు బ్రిటనుయుద్ధములో తోడ్పడుటకు నిరాకరించదనియు చెప్పిరి.

పార్లమెంటుసభ్యుడు సోరెన్సన్ గారుపన్యసించుచు, యూరపులో పరతంత్రములైన జనులు స్వాతంత్ర్యమునకై పోరాడవలెనని బ్రిటనుకోరుచుండ, భారతదేశములో ప్రజాస్వామిక వ్యవస్థ

యుద్ధనిధికి సహాయం తప్పకుండా చేయండి

గ్రాండువార్ ఛారిటీస్ గ్యాలా ఫీట్ సికింద్రాబాదు గ్యానుప్ మిసెస్ గిడ్నీ గారి ఆధిపత్యంలో

1940 డిసెంబరు 8 వ తేదినుండి (ఆ. నతే ది స్త్రీలకు ప్రత్యేకం) ఇంకు ఎన్నోవినోదాలు, బ్యాండులు స్టాలులు, వైటుసిటీ బొటా సంచాలు దయ్యాలవంటి ఇల్లు మున్నగునవి ఇం వరకు కలవు. ప్రవేశరుసుము 8 అణాలుమాత్రమే పిల్లలకు సగంటికెట్లు. ప్రత్యేకంబస్సు ఏర్పాట్లు కలవు. ప్రతిదినం సాయంత్రం 3-30 గంటలనుండి జరుగును. స్వాభంకలను యుద్ధసహాయం కూడా అగును

కొచ్చిను సంస్థానపు ఆయవ్యయములు

జరిగిన సంవత్సరములో కొచ్చిను సంస్థానపు ఆదాయము రూ 1,11,48,807, వ్యయము రూ 1,07,10,205 మిగులు రూ 4,38,602.

యొక్క నాయకులను కారాగారబంధితులను చేసిరని ఆక్షేపించిరి.

పాండత్ గారుపన్యసించుచు మొన్న పార్లమెంటులో భారతదేశమునుగూర్చిన చర్చయొక్క లక్ష్యమంతయు బ్రిటను యొక్క యుద్ధప్రయత్నములకు భారతదేశమునుండి ఎంతవరకు సహాకారము పొందవచ్చునను అంశమునుగూర్చియై యుండెను. ఇప్పుడు భారతదేశములో ఏ సమస్యకై పోరాడుచున్నారో దానిపక్షమున చేసి, ప్రభుత్వమునందలి కార్మికపక్ష సభ్యులు ఇప్పటికైనను విధానమును వహించి ఊరకుండునట్లు జాగ్రత్త వహించవలసిన బాధ్యత ఎక్కువగా బ్రిటిషు కార్మికోద్యమముపైగలదని వారు చెప్పిరి

తుదకు సభవారు స్వాతంత్ర్యపు హక్కు కొఱకును, జాతీయ స్వాతంత్ర్యముకొఱకును నోరెత్తిన పండిత నెహ్రూమున్నగువారలను షరతులులేకుండ విముక్తులచేయవలెనను తీర్మానమును సభవారు ఏకగ్రీవముగా నామోదించిరి.

రాజకీయములతో విద్యార్థుల కర్తవ్యము

గాంధిమహాత్ముని సలహా

ఇటీవల గాంధిమహాత్మునికలిసి వారితో విద్యార్థుల ఉద్యమముయొడ అధికారుల వైఖరిని తెలిపి వచ్చి అఖిలభారత విద్యార్థుల ఫెడరేషను యొక్క ప్రధానకార్యదర్శి యం. యల్. షా గారు ఒక ప్రకటనచేసినారు ... విద్యార్థులు స్వాతంత్ర్యము ఉండవలెనని గాంధిమహాత్ముడు ... ఆ ప్రకటనలో చెప్పబడినది ... వారికి సంబంధించిన రాజకీయ ఉద్యమములవిషయములో అధికారము ... విధమున వారి హక్కులను ... గాంధిమహాత్ముడు సలహానిచ్చిరని వారు చెప్పిరి, విద్యాలయములో బలాత్కారముగా చందాలు వసూలుచేయుచున్న దని గాంధిమహాత్ముడు విచారపడినాని విద్యార్థులు ప్రతిఘటింపవలెనని చెప్పినారనిరి "విద్యార్థులలోని నిగూఢశక్తులను గాంధిమహాత్ముడు ఒప్పుకొనుచు, వారలసహకారము తన నిర్మాణకార్యకలాపముకన్నచో వారల ఈ పోరాటములో ముఖ్యమైనవిగా నెంచగలరని ... లిగియున్నారని షా గారు చెప్పినారు.

జర్మను యుద్ధసామగ్రిపై క్రొత్తరకపు బ్రిటిషుమందులు

చర్చిల్ మిత్రుడు కనిపెట్టినది

బ్రిటిషు ప్రధానిగనున్న చర్చిల్ గారిమిత్రుడగు ఆక్సుఫర్డు ప్రొఫెసరు డాక్టర్ యఫ్. ఏ. లిండేమాన్ గారు కనుగొనినట్టి క్రొత్తరక పుమందులను బ్రిటిషువిమానాలనుండి జర్మనులయుద్ధసామగ్రులను దహించివేయుటకై క్రిందికి విడచుచున్నారు. ఇవి అట్టముక్కలలో లేక సెల్యులాయిడ్ ముక్కలలో అయియున్నవి. వీటిమధ్య కత్తిరించివేసి, ఆచోటను పాకులలో పెట్టెపత్తి, అందు గాలిసోకితే మంటలేచే "భాస్వరము" అను ద్రావకము పొదిగియుందురు, అట్టియా అట్టముక్కలకు "సెల్ఫ్ ఇగ్నైటింగ్" లీఫ్సు అని పేరు పెట్టినారు. ఇందులో భాస్వరము చెమ్మగానుండుటవల్ల మొదట దీనిని క్రిందికివిడిచిన వెంటనే ఇది మండదు. చెమ్మ ఆరినతర్వాతమండును- ఈలోగానే జర్మనుయువకుల సేకలు ఈ ముక్కలను హిట్లరుకు యుద్ధబహుమతులుగా పంపించదలచి జేబులలో, అల్మారీలలో పెట్టుకొనగా, ఎక్కడికక్కడ నేమండుచు కల్లోలము పుట్టించుచున్నవి.

వ్యక్తి సత్యాగ్రహము

అరెస్టులు, శిక్షలు

బొంబాయి రాష్ట్రపు ప్రధాన మంత్రి మురార్జి దేశాయిగారు తాను సత్యాగ్రహము చేయవలచినట్లు ప్రభుత్వాధికారులకు తెలియజేసిరి. వారిని భారతదేశ రక్షణ నియమావళిలో [illegible] క్రింద అరెస్టుచేసిరి.

పూనాలో [illegible] నవంబరు [illegible] తేదీన సత్యాగ్రహము చేసిన [illegible] మరునాడు [illegible] అరెస్టుచేసిరి.

బొంబాయి రాష్ట్రములో [illegible] లో [illegible] నవంబరు [illegible] తేదీన [illegible] గోపాల్ దాసు గారిని భక్తలక్ష్మీబాయి గారిని అరెస్టుచేసిరి మరునాడు యిద్దరికిని [illegible] విధించిరి. లక్ష్మీబాయిగారికి కోర్టునకు [illegible]

[illegible] గుండిన. [illegible] గారు [illegible] ఒక [illegible] ఉపన్యసించగలరు.

బొంబాయి అసెంబ్లీస్పీకరగు మవలంకారు గారు నవంబరు [illegible] తేదీన అహమ్మదాబాదులో ఒకబహిరంగసభలో ఉపన్యసించెదను, త్వరలో తాను సత్యాగ్రహము చేయగలనని [illegible]

పూర్వము పూనానగర పాలక సంఘము రొక్క అధ్యక్షులుగ నుండినట్టి పోవిట్ లాల్ [illegible] గారు, అసెంబ్లీసభ్యురాలైన లక్ష్మీబాయి [illegible] గారు నవంబరు [illegible] తేదిరాత్రి పూనాలో [illegible] మారుతి దేవాలయంలో ఒకబహిరంగసభలో ఉపన్యసించి సత్యాగ్రహము చేసిరి.

[illegible]

ధనికులు మాత్రమే డబ్బు నిలవచేయగలరని ఎప్పుడును తలచెడివాడను. కాని, ఇప్పుడు [illegible] నిలవచేయుచున్నాను, నీవును అట్లుచేయగలవు. నీవు పోస్టాఫీసునకు పోయి 'డిఫెన్సు సేవింగ్స్ సర్టిఫికెట్లు' కొనవలెనని [illegible] — అని 'ఉచితముగానే' ఈయబడును. నీ యిష్టము వచ్చినప్పుడు, [illegible] డిఫెన్సు సేవింగ్ స్టాంపులను కొనుము. ఈస్టాంపులు 40 కొన్న తర్వాత నీకార్డు పూర్తిఅగును. ఈ 40 నాలుగుఅణాల స్టాంపులనుపోస్టాఫీసులో ఇచ్చినను సరే, నీకు 10 రూపాయల 'డిఫెన్సు సేవింగ్స్' సర్టిఫికెట్టు ఈయబడును. ఈ సర్టిఫికెట్టు నీకు డబ్బు సంపాదించి ఈయగలదు. 10 ఏండ్లకు ఈ సర్టిఫికెట్టు విలువ రూ. 13 9-0 అగును. దీనికి ఇన్‌కంటాక్సు లేదు.

"ఇది చాల ఉత్తమ అభిప్రాయము. ఈ విధముగా నేను డబ్బు నిలవచేయగలను. నిజముగా చూచిన ఎవ్వరైనను సరే డబ్బు నిలవచేయుటకు ఇదియే సులభము, భద్రము [illegible] మార్గము."

డిఫెన్సు సేవింగ్ సర్టిఫికెట్లను కొనుము
భారత దేశపు భద్రమైన పెట్టుబడి

GI-Te-II.

ఇటలీ, బ్రిటనుల యుద్ధము

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటను సేనలకు జరుగుచుండిన యుద్ధములో ఇపుడెట్టి చర్యలుగాని లేవు — విమానాల దాడులుమాత్రము జరుగుచున్నవి — ఒకరివిమానాలు మరొకరి సైనిక ప్రాముఖ్య ప్రదేశాలలో బాంబులువేసి నష్టము కలిగింప యత్నించుటయు, శత్రుసైనిక గతులను కనుగొనుటయు ఈ దాడుల ఉద్దేశ్యములైయున్నవి —

నవంబరు ౧౭ వ తేదీ, రాత్రి అలెగ్జాండ్రియాపై ఇటాలీయువిమానాలు బాంబులువేయుటచే ౧౮ మందిజనులు చచ్చిరి, ౩౦మందికి గాయాలయ్యెను, ౧౫ఇండ్లు కూలినవి. నవంబరు ౨౦వ తేదీ ఉదయము ఏడనుపై ఇటలీవిమానాలు చాల ఘోరముగా బాంబులనువేసెనుగాని, లక్ష్యము సరిగా చూడకుండ బాంబులువేయుటవల్ల నష్టముకలుగలేదని బ్రిటిషువారు ప్రకటించినారు —

మధ్యధరా సముద్రప్రాంతమందు బ్రిటిషు సేనల ప్రధాననాయకునికి క్రింది అధికారిగా నియుక్తుడైన వైమానికాధికారి మార్షల్ బాయిడ్ గారు ఒకవిమానంలో మాల్టాకు పోవుచుండగా ఆవిమానము సిసిలీలో దిగవలసివచ్చెను — అందుపై బాయిడ్ గారు ఇటాలీయులచే ఖైదీగ గొనిపోబడిరి.

—

స్పెయినులో ఇటలీజర్మనీల ఒడంబడిక

స్పెయిను విదేశాంగమంత్రి సూనర్ గారు రిబ్బెన్‌ట్రాఫ్ గారితో సంభాషించి నవంబరు ౧౫వ తేదీ ఉదయము స్పెయినుకు వాపసు పోయినారు — ఇటలీజర్మనీలకు స్పెయినులో ఒకఒడంబడిక ఈసంభాషణలఫలితముగా కుదిరెననియు, ఏదో ఒక క్రొత్తచర్య జరుగగలదనియు కొందరూహించుచున్నారు.

—

ఒక్కరూపాయకో వంటపాత్రలు

—

మైసూరుసంస్థానంలో క్లోజుపేటలో "రూరల్ పాటరీస్" అనుసంస్థవారు ఒక్కరూపాయకు అన్ని ముఖ్యములైన వంటపాత్రలువచ్చునట్లు తయారుచేయుచున్నారు. ఆపాత్రలన్నియు ఒక్క పెట్టెలో మట్టసముగాఅమర్చబడి ఎక్కడికిపోవలసిన అక్కడికి తీసికొనిపోవుటకు వీలుగానుండును. అట్టిలోహపాత్రలైనచో రూ౧౫ అగును. లోహపాత్రలవల్ల విషమువ్యాపించుననిఆధునికశాస్త్రవేత్తల అభిప్రాయములు గమనించుచు, ఇపుడు మైసూరులో ఈమట్టిపాత్రలను అంతకంతను ఎక్కువగాకొనుచున్నారు

ఈ సంస్థలో ఎఱ్ఱమట్టితో కప్పు, సాసరుతయారుచేయబడి ఒకకప్పు ఒకసాసరుకలసి ౧ కాణీలకు అమ్మబడుచున్నవి.

మూడణాలకు ఒకబాడీవంతున తయారుచేసి అమ్ముచున్నారు. ఈబాడీలకు రెండుప్రక్కల రెండుచెవులు పట్టుకొనుటకుండును. పైన చెక్కబడియుండును, ఈబాడీలలో ధాన్యము పిండి పోసికొని ఉంచుకొనవచ్చును. ఇంతేగాక మట్టితో నేచేయబడి, యిండ్లకు కావలసిన వస్తువులింకనున్నవి,

ఒక్కొక్కసారి ౧౨ యిడ్లీలను తయారుచేసే యిడ్లీపాత్రకు ౧౦ అణాలు,

బెంగుళూరులో "మైసూరు పాటరీ మ్యూజియం"లో మూడుఅణాలుమొదలుకొని అయిదు అణాలవరకు పూలకుండీలమ్ముదురు.

ఇంతేగాక మురుగునీటి కాలువలుగా ఉపయోగించే గొట్టాలుకూడా చేయబడుచున్నవి, అవిఒక్కొక్కటి ౨ అణాలధరయుండును.

—

జర్మను, బ్రిటిషునౌకా, విమానయుద్ధములు

—

నవంబరు ౧౦వ తేదీనాటి ఆగ్నేయ మైనవార్తలలో ౧౨ బ్రిటిషుఓడలు, ఒక మిత్రదేశపుఓడ, రెండు తటస్థదేశాలఓడలు మునిగిపోయినవని బ్రిటిషునౌకాశాఖవారు ప్రకటించినారు. "రెయిజాబోయ" అనే బ్రిటిషుజలాంతర్గామి రావలసినకాలానికి దాటినందువల్ల అదిసముద్రంలో ముంచివేయబడియుండునని అనుమానించుచున్నారు.

నవంబరు ౧౯వతేదీరాత్రి ఉత్తరసముద్రంలో ఒకజర్మనుఓడను బ్రిటిషుఓడలు ముంచివేసినవి.

బ్రిటనుపై జర్మనువిమానాలు

విమానయుద్ధములో విశేషాలులేవు: నవంబరు ౧౯వ తేదీరాత్రి బ్రిటనుపై జర్మనువిమానాల దాడులలో అయిదు జర్మనువిమానాలైనను క్రిందకూల్చబడియుండునని బ్రిటిషు అధికారులు అంచనకట్టినారు. ఆరాత్రిఎక్కువగా మిడ్లెండుపై దాడిజరిగెను. ౯ గంటలసేపు జరిగెను. మిడ్లెండ్సులో అనేకప్రాంతాలలో చాలనష్టముకలిగెను. అన్నిరకముల బాంబులను జర్మనులువదలిరి. అనేకములైనయిండ్లు, ౫౦ కిపైగా కార్ఖానాలు పాడైనవి. ౨౦వతేదిరాత్రి బ్రిటనులో అనేకప్రదేశాలపై జర్మనువిమానాలుతిరిగి బాంబులను వేసినవి. అయితే మిడ్లెండ్సులో దాడితీవ్రత హెచ్చుగానుండెను. చాలయిండ్లుకూలెను. అనేకులు జనులుమరణించిరి, చాలమందికి గాయాలైనవి ౨౧వతేది రాత్రి జర్మను విమానాలదాడులు తక్కువగానుండెను. నష్టముకూడ తక్కువయే. ౨౨వ తేదీఉదయము మరలదాడి తీవ్రతహెచ్చెను, కానినష్టముతక్కువయేకలిగెను. వాతావరణము సరిగాలేనందువల్ల మరల మధ్యాహ్నమువరకు దాడిసరిగాసాగలేదు. నాటిరాత్రిపడమటి మిడ్లెండ్సుపై తీవ్రమైనదాడులు జరిగెను నష్టము విక్కువగానుండెను. ఒకచర్చి రెండుక్రైస్తవ మతములువెళ్ళుతెను.

జర్మనీపై బ్రిటిషువిమానాలదాడులు

జర్మనీపైనను, జర్మనీఆక్రమణక్రిందనున్న దేశాలపైనను బ్రిటిషువిమానాలుతిరిగిసైనికప్రాముఖ్యమైనచోట్లలో బాంబులువేయుచునే యున్నవి. నవంబరు ౧౭వతేదీరాత్రి లూనాలో చమురుకార్ఖానాలపై మంటలబాంబులనువేసినవి. రెండు జర్మనువిమానాలను తమకడ్డమువచ్చినవాటిని క్రిందికికూల్చినవి. ౧౯వ తేదీరాత్రి బర్లిను, పోట్స్‌డాములపై బాంబులనువేసినవి. ౨౦వతేదీరాత్రి జర్మనీ ఆక్రమణక్రిందనున్న దేశాలలో విమానాశ్రయాలమీదను, లోరియంటులో జలాంతర్గామినౌకలమీదను బాంబులనువేసినవి, జర్మనీలో అనేకములైనరేవులలో ఓడలపై బాంబులనువేసినవి. కాని ఒక్క బ్రిటిషువిమానము స్వస్థానానికితిరిగిరాలేదట ౨౧వ తేదీరాత్రి వాతావరణముమంచిగాలేనందుచే బ్రిటిషువిమానాలు దాడికిపోలేదు,

—

డాక్టరు భో. పట్టాభి సీతారామయ్యగారు

షష్టిపూర్తి మహోత్సవ స్మరణ

డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిషష్టిపూర్తిమహోత్సవము ఈవిక్రమనామసంవత్సర కార్తిక శుద్ధ నవమి అదివారంనాడు జరుగుచున్నది. ఆసందర్భమున వారి చరిత్రలో ఈక్రిందటివిశేషాలు స్మరణీయములు;

జననము విక్రమసంవత్సర కార్తిక బహుళ సప్తమి బుధవారం రాత్రి11ఘడియలు 1880 నవంబరు 24.	
జననముపశ్చిమగోదావరిజిల్లా ఏలూరుతాలూకా గుండుగొలను గ్రామము	
నోబిలుకళాశాల ప్రవేశించుట:	1897
పట్టపరీక్షయందుత్తీర్ణుడగుట:	1900
బందరులో వైద్యవృత్తి:	1905_1916
ప్రజాహితసేవ	
కృష్ణాపత్రిక స్థాపించుట:	1905
ఆంధ్రజాతీయకళాశాలస్థాపించుట:	1910
ఆంధ్ర ప్రదేశ్ ప్రచారప్రారంభము	1918
జన్మభూమిపత్రికనునిర్వహించుట:	1919_1939
బరంపురములోజరిగిన ఆంధ్రరాష్ట్రమహాసభకు అధ్యక్షత	1921
కాంగ్రెసుకార్యసంఘసభ్యత్వము	1928_30
	1935-40
మద్రాసులోజరిగిన అఖిలభారత విద్యార్థుల మహాసభకుఅధ్యక్షత	1927
కర్నాటకరాష్ట్రీయమహాసభఅధ్యక్షత	1931
కరాచిలోజరిగిన సంస్థానాలప్రజల మహాసభకుఅధ్యక్షత	1936
సంస్థానాల ప్రజలమహాసభకు అధ్యక్షత	1936_193
కాంగ్రెసు చరిత రచన	1935
౧ంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘపుఅధ్యక్షత	1936_1938
వ్యాపారసంస్థలతో సంబంధము	
కృష్ణాకోఆపరేటివు బ్యాంకుస్థాపన	1914
ఆంధ్రబ్యాంకుస్థాపన	1928
ఆంధ్రబ్యాంకి మేనేజింగుడైరెక్టరు	1928_1930
ఆంధ్రఇన్సూరెన్సు కంపెనిస్థాపన	1925
భారతలక్ష్మి బ్యాంకి స్థాపన	1929
హిందుస్థానీమ్యూచియల్ భీమాకంపెనిస్థాపన	1929
కారాగృహవాసము	
మొదటిపర్యాయము 20-4-30 నుండి 26-1-1931 వ.	
రెండవపర్యాయము 5_1-1932 నుండి 15_9_1933 వరకు	
మూడవపర్యాయము 30_10-1933 నుండి 28_3_1934 వరకు	

(ఆంధ్ర పత్రిక.)

సంవత్సరము చందా
ఉ పాలీ మూడు రూపాయలు
ఆరుమాసాలకు
3 రూపాయలు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
... రూపాయలు.
వాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular paper
That reaches
the masses
In the Dominions
Best Medium
for
Advertisement

Volume 15 Hyderabad-Dn. Thursday 28 November 1940 Number 57

నవాబు దగా

కర్నూలులో పోలీసు విచారణ

గత జూలై నెల 1వతేదీన ఒకవ్యక్తి కర్నూలుకువచ్చి నైజాము నవాబును అయితే వెంకట్రామయ్యనుండి రూ 10000 తీసుకొని అందుకు గాను 400 తులాల బంగారు ఆభరణములను తాకట్టు పెట్టినట్లువార్త యీనెల 6వతేదివాడు పోలీసులకు తెలిసినందున యీవుత్రముపై మాకే తీసిరి.

దొంగ సొత్తులకొరకు ఆమాకే తీయునట్లు పోలీసువారు వెంకట్రామయ్య శెట్టిని పోయి విచారించగా 400 తులముల బంగారును "చక్రపూరి నవాబు, నుండిసుకున శెట్టుకొనిఅందుకు గాను రూ 10,000 నిచ్చినట్లును, ఆ గారు విషయములో తనకుసందేహము లేదనియు, కర్నూల పుస్తకములవ్యాపారియగు టి. బాలనాగయ్య శెట్టియొక్క అన్న లక్ష్మీనారాయణ శెట్టి తనకు నవాబును పరిచయము చేసి ఈ బేరము కుదిరించినట్లు తెలిపెను. తక్షణం పోలీసువారు అప్పుడు కర్నూలులో నేయుండిన లక్ష్మీనారాయణశెట్టిని విచారించగ నవాబుపలుకుబడిగలధనికుడనియు, అతనిదగ్గర తాను సట్ కంట్రాక్టరుగాపనిచేయుచున్నట్లు పోలీసులకు తెలిపెను. యింతతో సంతృప్తిచెందక పోలీసు జిల్లా సూపరింటెండెంటు పట్టణపోలీసుకు విచారణ చేయమని కోరగా యీ నెల 20 తేదిపోలీసు ... వెంకట్రామయ్య శెట్టి(వడ్డీవ్యాపారస్థుడు)దగ్గరకు వెళ్లిఅతను కుదువపెట్టుకొనిన నగలను తనకేకొరకు చూపమనిఅడిగిరి ఇంతలో పలువడీ వ్యాపారస్థుడు పెట్టెలుచూపుటవలన కొద్దిమంది పెట్టెలు సీలు పెట్టెలో సొమ్ములు పెట్టితీసుకొని మోసపోయినట్లు చెని ఈ మోసమునకు తానుకూడ లోపడినట్లు అనుమానపడి తనకోరకు తన స్వాధీనములోనున్న సీలుపెట్టెను పోలీసులకు చూపించెను. పంచాయతీదార్లయొక్క టనీలు పెట్టె తెరవడగా వర్తకుడు ఆశ్చర్యపడినాడు. అందులో నగలులేక, 16 సీసపు ముక్కలు మాత్రముండెను. అందుపై పోలీసువారు అతనివద్ద ఒక ఫిర్యాదు తీసుకొనిరి.

వడ్డీవ్యాపారస్థుడు పోలీసులకు తెలిపినదానిలో బేరముజరిగిన 2 గోజాలముందర లక్ష్మీనారాయణశెట్టి తనదగ్గరకువచ్చి హైదరాబాదునుండి ఒక నవాబువచ్చియున్నాడనియు అతనికి 10 000 రూ కావలసియున్నదనియు, అందుకుగాను సొత్తులు తాకట్టుగా తీసుకొని పైకము యివ్వవలసినదని తనను కోరెననియు, తనభాగస్థుడు పట్టణములో లేనందువల్ల రెండుగోజులమ్మట ఇవ్వగలనని తాను తెలిపెననియు అప్రకారము రెండు గోజులపిదప లక్ష్మీనారాయణశెట్టి యిరువురు నవాబుయొక్క నౌకర్లతో మోటారులో తనదుకాణముకి వచ్చి సొమ్ములు నగలఒక పెట్టెను తనకు చూపెననియు, ఆనగలను తానుపరీక్షచేసి లక్ష్మీనారాయణశెట్టి యొక్కయు, మోటారు డ్రైవరగు జబ్బారుసాహెబుగారి సాటులను విశ్వసించి నవాబుయొక్క సొమ్ముల గురించి రూ.10,000 యిచ్చుటకు అంగీకరించెననియు, తనవద్ద నవాబు ఒకకరారునామాను లక్ష్మీనారాయణ శెట్టి వ్రాసెననియు, అందులో సొమ్ములను సీలుపెట్టెలోనే వేసి తనకు యివ్వబడునని పెట్టినషరతును తానుఅంగీకరించెననియు, మూడునెలలలోపల తాకట్టును తీసుకొనిపోయెడల పెట్టెను తాను తెరవవచ్చునని పెట్టినషరతును కూడ తాను అంగీకరించినట్లును, సొత్తులు తనస్వాధీనములో నన్నప్పుడు విడిగానున్నను, సీలుపెట్టెలో నున్నను, ఒకటేనని తాను అభిప్రాయపడినట్లును, నవాబుకస్టమరు చేయవలసిన ప్రోనోటుకూడా లక్ష్మీనారాయణశెట్టి నాకిచ్చెను ... ఆయన హోటల్లో నున్నందువల్ల అతని ... తాను, తనభాగస్థుడగు సోమశేఖరం, యిద్దరు నవాబునుచూచుటకు, లక్ష్మీనారాయణశెట్టితో హోటలుకు పోయిరనియు, తనతో వచ్చిన నవాబుయొక్క మాత్రము ఉపలికిపోయిరనియు, నవాబుగారు ... చున్నందువల్ల తాను ... వచ్చెననియు, పదినిముషములలో నవాబుయొక్క వేషముతో నున్న ఒకవ్యక్తి ముందరికి తాను తనభాగస్థుడు పిలువబడెనియు, అచ్చటనూ ప్రోనోటు పెట్టెను నవాబుయొక్క తనకు ... గంటలో ... దస్తావేజులు ... నవాబుకు రూ 10000 యిచ్చివేసి సీలుపెట్టెను తానుతీసుకొని వచ్చినట్లు ... యున్నాను

(ఆంధ్ర పత్రిక)

జర్మనీ, ఇటలీ, జపానుల ఒడంబడికలో మరిరెండు రాజ్యాలు

జర్మనీ, ఇటలీ, జపానులుచేసికొనియున్న త్రై ఒడంబడికలో మరిరెండురాజ్యాలుచేరినట్లు వార్తలువచ్చినవి రుమేనియా ప్రధాని ఆఒడంబడికపై నవంబరు 23వతేదిన బర్లినులో సంతకముపెట్టినాడు. ఈఒడంబడికలో రుమేనియాకు ప్రాధాన్యము ఏమీవచ్చేదిలేదు, కాని రుమేనియాతో సంబంధముగ అవ్యవహారమువచ్చినపుడు రుమేనియా ప్రతినిధితో ఆలోచించి జర్మనీ ఇటలీ, జపానులు చర్యగైకొనును-అంతవరకే.

నవంబరు 24వతేదిన స్లోవాకియా ప్రధానిఆ ఒడంబడికపై సంతకముపెట్టినాడు పెట్టినతర్వాత చేసినప్రకటనలో తనుప్రభుత్వమును జర్మనీలో ప్రభుత్వమువలెనే నిర్మింతుమనినాడు. ఈ ఒడంబడికలో స్లోవాకియాచేరుటయు రుమేనియావలెనేగాని, అధిక్యమేమియులేదు.

ఇదివరలో హంగరీ ఇదేఒడంబడికలోచేరియుండెను అట్లుచేరుటకుముందు రష్యావారి సమ్మతినిపొందియుండెనని ఒకవార్తవ్యాపింపజేయబడినది. దానిని అసత్యమనిరష్యావారు ఖండించినారు

ఇకబల్గేరియా, విదేశాంగమంత్రికూడ బర్లినుకు పోయి హంగరీ, రుమేనియా, స్లోవాకియాలపద్ధతి ననుసరించనున్నా"ని ఒకవదంతిలేచియుండెను అదియుఅబద్ధమని ఖండించబడినది.

రుమేనియాలో ఇటీవలభూకంపమువల్ల అక్కడ పెట్రోలు తీసేప్రదేశానికి చాలాదెబ్బతగిలినష్టమేర్పడినదట అందువల్ల రుమేనియానుండి జర్మనీకిపోవు పెట్రోలు పరిమాణము తగ్గగలదని కొందరూహించుచున్నారు.

రష్యాతో రుమేనియావ్యాపారాన్ని వృద్ధిచేసికొనేవిషయమునుగూర్చి మాట్లాడుటకై రుమేనియానుండి కొందరుఅధికారులు రష్యాకుపోవుచున్నారు.

"ఆంధ్రకేసరి" అరెస్టు

మద్రాసు పూర్వఆదాయమంత్రియు, ఆంధ్ర రాష్ట్రీకాంగ్రెసుసంఘాధ్యక్షుడునగు, శ్రీయుత టంగుటూరి ప్రకాశం పంతులుగారు నవంబరు 22వతేది ఉదయము యుద్ధప్రతికూల కేకలు వేయుచు మద్రాసు ఆంధ్రకాంగ్రెసుకమిటీ ఆఫీసునుండిబయలుదేరి సత్యాగ్రహము ప్రారంభించిరి. అసిస్టెంటు పోలీసు కమీషనరుగారు ఎస్ప్లనేడ్ వీధియందు శ్రీయుత ప్రకాశంపంతులుగారిని అరెస్టుచేసి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టునకు తీసుకొనిపోయి విచారించి ఒక సం॥ము కఠినశిక్షవిధించి వెల్లూరు జైలునకు తీసుకొని పోయిరి.

నవంబరు 22వతేదిన మద్రాసు పూర్వమంత్రియైన శ్రీయుత బి. గోపాలరెడ్డిగారు వారి స్వగ్రామమైన బుచ్చిరెడ్డిపాలెమునందు సత్యాగ్రహముచేయగా అరెస్టుచేయబడి, విచారణకై కోవ్వూరుతీసికొనిపోబడిరి వీరికిఒకఏడాది కఠినశిక్షయు రూ 2000 జుర్మానా విధించిరి.

మద్రాసు చీఫ్ పార్లమెంటరీ సెక్రెటరీగా యుండిన శ్రీయుత కాశీశ్వరరావుగారు బెజవాడయందు నవంబరు 22వ తేదిన అరెస్టు చేయబడి మచిలీపట్నం తీసికొనిపోబడిరి.

బ్రిటనుకు ఫ్రెంచి ప్రభుత్వపు ఆక్షేపణ

నవంబరు 23వతేదిరాత్రి ఫ్రెంచివారి మార్సెలీస్ పై ఏవో విమానాలు కొన్ని బాంబులు వేయుటచే నలుగురు స్త్రీలు మరణించిరి. అయిదుగురు గాయపడిరట. క్రిందపడిన బాంబులలో ప్రేలనివి 2 పరీక్షించి అవి బ్రిటనువని నిర్ణయించి ఫ్రెంచిప్రభుత్వమువారు ఆబాంబులవల్లకలిగిన నష్టానికి పరిహారమువ్వవలెనని కోరులేఖను బ్రిటిషు ప్రభుత్వమువారి కంద చేయుటకై అమెరికా గారికిచ్చినారట.

బ్రిటిషుప్రధాని ఉపన్యాసం

నవంబరు 21వ తేది బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో ప్రధానమంత్రి మధ్యధరాసముద్ర యుద్ధపరిస్థితినిగూర్చి ముచ్చటించెను.

"ఆరంగములో రెండుయుద్ధములు జరుగుచున్నవి. ఒకటి ఈజిప్టును, మాయొజకొలనిలను ఆ ధికసంఖ్యాకులగు శత్రువులనుండి రక్షించుట. ఈ రక్షణ కొన్నినెలలక్రిందట కొంత క్లిష్టంగాను, సందేహాస్పదముగాను కనబడెను. కాని ఇప్పుడు మాత్రము దండయాత్రాదళాలు మనమీదపడినప్పుడు తగినట్లు పోరాడగలమను విశ్వాసముకలుగుచున్నది. రెండవది గ్రీకుసేనల ఆకస్మిక పంగోలనము ఇటాలీయులు మొట్టమొదట తమపై ఏమరుపాటునపడ్డను గ్రీకులవెంటనే కోలుకొని శత్రువులను చాలావరకు తమదేశమునుండి తరిమివేసినారు. ఇటాలీయ దండయాత్రను బందిపోటుతనమని తప్ప ఇంకొకవిధంగా వర్ణింపవీలులేదు, ఈరెండురంగాలలోను మనముచేయ్యగలిగినదంతయు చేసెదమనిమాత్రం చెప్పగలను.

మాటలుకావు క్రియ

"ఇప్పుడు అవసరము క్రియకాని వట్టిమాటలుకాదువ్రన ఇప్పటికేచాలామట్టుకుభర్త్సఅవుచున్న మనసంపదనుండి గ్రీకులకుఇవ్వగలసహాయము అంతయు యిచ్చెదము. ఈజిప్టుపట్ల మనబాధ్యతలను నెరవేర్చుదుము ప్రధానమార్గమగు నూయొజకొలువను రక్షించుటలోకూడా మనము కర్తవ్యమును త్యజించము"

"ఇంతవరకు ఈయుద్ధము పూర్తిగా అయుధాలుధరించిన జర్మనీకి, సగంలోనే సావధానులు మాత్రము అయుధాలుధరించిన బ్రిటిషుసామ్రాజ్యానికి మధ్యజరిగినది. ఇంతవరకు మనము బాగా పనిచేసితిమి అచిరకాలములో మనప్రత్యర్థులతో సమానముగాఅయుధాలు తయారుచేయగలము. ఆసమయమునకై సవిశ్వాసముగా నేను ఎదురుచూస్తున్నాను అమెరికాఖండమూ, బ్రిటిషుసామ్రాజ్యమూ కలిసి మానవజాతి విమోచనానికి అవసరమైన అయుధములను అధికంగా సిద్ధము చేయగలసమయానికి నేనుఎదురుచూస్తున్నాను,"

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A. B.L